
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా ముస్లిం సోదరీ, సోదరులకు శుభాకాంక్షలు. ఈ మాసంలో ఉపవాసాలు, ప్రార్థనలు, సేవాభావంతో జీవనం సాగిస్తూ ఆధ్యాత్మిక శాంతిని పొందుతారు. వారి ఆరాధనలు ఫలప్రదంగా మారి సమాజంలో శాంతి సౌహార్దాలు విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాను.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



గురువారం 19.02.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 303 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# ఏపీ @ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

- పెట్టుబడుల సాకారంపై నిరంతరం దృష్టి
- ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- 15వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- ఈ ప్రాజెక్టులతో 22,407 మందికి ఉద్యోగావకాశాలు





**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ ప్రాతిపదిక కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటివరకు ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరిపి ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన 27 ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.29,021 కోట్ల విలువైన ప్రాజెక్టులకు 15 వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలియచేసింది. వీటి ద్వారా 22,407 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి మెగా ప్రాజెక్టులు వరుసగా ఏర్పాటు కావాల్సి ఉందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిపినప్పటికీ నిర్ణీత కాల వ్యవధిలో పనులు ప్రారంభించని సంస్థలతో సంప్రదింపులు జరపాలని, నిర్మాణానికి ముందుకు రాకుంటే భూములు వెనక్కి తీసుకునేందుకు వెనకాడవద్దని చెప్పారు. దీనిపై మంత్రుల కమిటీ దృష్టి పెట్టి..అవసరమైతే అనుమతులు రద్దు చేయాలన్నారు. ప్రతీ ఒప్పందమూ వేగంగా సాకారం కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా ఎన్నారైలను ఆహ్వానించాలని అధికారులను సీఎం నిర్దేశించారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులు మరిన్ని వచ్చేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,

మిగతా 2లో...

## ఫ్లైట్ టికెట్ నాదే..

# మ్యాచ్ టికెట్ నాదే



- భారత్-పాక్ మ్యాచ్ ఖర్చు నాదే: మంత్రి నారా లోకేష్ స్పష్టం
- వైసీపీ మీడియా ప్రచారాన్ని ఖండించిన మంత్రి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఇటీవల కొలంబోలో జరిగిన భారత్--పాక్ క్రికెట్ మ్యాచ్‌ను తన సొంత ఖర్చుతోనే వీక్షించానని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ పర్యటనకు ప్రభుత్వ నిధులు ఖర్చు చేశారన్న ఆరోపణలను ఆయన ఖండించారు.

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన స్పందిస్తూ, వైసీపీ సొంత మీడియాలో జరిగిన ప్రచారం అసత్యమని పేర్కొన్నారు. తన విమాన టికెట్, మ్యాచ్ టికెట్ ఖర్చులు అన్నీ తన వ్యక్తిగత ధనంతోనే చెల్లించానని తెలిపారు.

"ఫ్లైట్ టికెట్ నాదే! మ్యాచ్ టికెట్ నాదే! నా డబ్బులతోనే నేను మ్యాచ్ చూశాను. ప్రజాధనం ఎక్కడా ఖర్చు చేయలేదు," అంటూ లోకేష్ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు.

# విశాఖలో అంతర్జాతీయ యుద్ధనౌకల పరేడ్



- 71 నౌకల పరేడ్‌కు రాష్ట్రపతి హాజరు - దేశవిదేశాల నౌకాదళాల సందడి

**విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్) :** విశాఖ సాగర తీరంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026 ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు సముద్ర పరేడ్ నిర్వహించాయి. ఈ చారిత్రక కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

రాష్ట్రం నుంచి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. వీరితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, తూర్పు నౌకాదళ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా హాజరయ్యారు.

నేవీ సిబ్బంది గౌరవ వందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రయాణించారు.

**19 విదేశీ నౌకలు.. 71 యుద్ధ నౌకల పరేడ్ :** ఈ సమీక్షలో రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నౌకాదళానికి చెందిన 45 నౌకలు, కోస్ట్ గార్డ్, మర్చంట్ నేవీ,

మిగతా 2లో...

## తొలి విడతలో 61 నియోజకవర్గాల్లో

# మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు

- కూటమి ప్రభుత్వానికి ప్రతి ప్రాణం విలువైనదే...ఆ దిశగా అడుగు వేస్తున్నాం
- ఆసుపత్రుల ఉన్నతీకరణకు ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నాం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** "కూటమి ప్రభుత్వానికి ప్రతి ప్రాణం విలువైనదే. ఇందుకు తగ్గట్లు ఆసుపత్రుల అప్ గ్రేడ్ (ఉన్నతీకరణ)కు చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో 50 పడకల కంటే తక్కువ సామర్థ్యం కలిగిన నియోజకవర్గాల్లో జనాభా, వ్యాధుల భారానికి అనుగుణంగా అసుప్రత్రుల అప్-గ్రేడేషన్ పై త్వరలో ఓ పాలసీ (విధానం)ని తీసుకురాబోతున్నాం. అలాగే పీపీపీ విధానంలో తొలి విడతలో 61 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రులను ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. అవసరమైనచోట్ల క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్సును ఏర్పాటు చేస్తున్నాం " అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సత్యకుమార్ సమాధానమిచ్చారు.

మిగతా 2లో...

## తక్కువ ధరల్లో జనరిక్ పశు ఔషధాలు...

- 150 విక్రయ కేంద్రాలు ఏర్పాటు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలోని పశుపోషకులకు నాణ్యమైన జనరిక్ పశు ఔషధాలను తక్కువ ధరలకు అందుబాటులో ఉంచి పశుసంవర్ధక రంగాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ,పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్ట్ లో చెప్పిన విధంగా పశుపోశకులకు సబ్సిడీపై మందుల పంపిణీ అందచేసేలా చేసిన హామీని నేడు నేరవేర్చనున్నట్లు మంత్రి తెలిపారు.

మిగతా 2లో...

## ఖాళీ భూముల పన్ను తగ్గింపు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



- నగరాలు, పట్టణాల్లో రియల్ ఎస్టేట్‌కు ఊతం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** నగరాలు, పట్టణాల్లో ఖాళీ భూములపై విధిస్తున్న పన్నును తగ్గిస్తూ పురపాలక చట్టంలో కీలక సవరణలు చేసే బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. ఈ సవరణ బిల్లును మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ శాసనసభలో ప్రవేశపెట్టారు.

రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చిన సూచనలు, నారెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకొని ఈ చట్ట సవరణలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

మిగతా 2లో...

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల




- తెలంగాణలో రెండుస్థానాలకు ఎన్నికలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. దేశవ్యాప్తంగా 37 మంది రాజ్యసభ ఎంపీల పదవీకాలం పూర్తికానుండగా.. ఆయా స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ రానుంది. మార్చి 5వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ, 6న స్క్రూటినీ, మార్చి 9వ తేదీ వరకూ నామినేషన్ల విత్ డ్రా జరగనున్నాయి. మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వం- కూ పోలింగ్ జరగనుండగా, అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మార్చి 20వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా రాజ్యసభ్య ఎన్నికలు ముగియనున్నాయి. ఏప్రిల్ 9వ తేదీతో తెలంగాణ ఎంపీలైన కేఆర్ సురేష్‌రెడ్డి, అభిషేక్ సింఘ్వీ పదవీకాలం పూర్తి కానున్నాయి. ఆ రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. కేఆర్ సురేష్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి, అభిషేక్ మను సింఘ్వీ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మొత్తం 37 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటిలో ఏడు మహారాష్ట్ర, ఒడిశాలో మూడు, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లో ఆరేసి స్థానాలు, అస్సాంలో మూడు, బిహార్ లో నాలుగు, ఛత్తీస్ గఢ్ లో రెండు, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ లలో ఒక్కొక్క స్థానానికి, తెలంగాణలో రెండుస్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు

# 2026కు ఆమోదం

- 18 ఏళ్లు నిండిన యువతకు ఏడాదికి నాలుగు సార్లు ఓటు హక్కు నమోదుకు అవకాశం
- కేంద్ర చట్టంతో అనుసంధానం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి కందుల దుర్గేష్
- ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న శాసనసభ్యులు లోకం నాగ మాధవి, ఎన్. ఈశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని సూచన



మిగతా 2లో...

## అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు



- నేటి నుంచి ఆప్కో ఆధ్వర్యంలో 12 చేనేత స్టాళ్లు ప్రారంభం
- బడ్జెట్ సమావేశాల ముగిసే వరకూ స్టాళ్ల నిర్వహణ
- స్టాళ్ల ద్వారా ప్రఖ్యాత గాంచిన చేనేత వస్త్రాల విక్రయం
- అమ్మకానికి పొందూరు షర్ట్‌లు, పంచెలు, కండువాలు
- మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, బందరు పట్టు చీరలు కూడా విక్రయం

3లో

## 22ఎ జాబితా నుండి భూముల తొలగింపు

# మరింత సరళతరం

- ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రత్యేక డ్రైవ్
- పేదలకు లబ్ది చేకూరేలా నిషేధిత జాబితా భూములపై నిర్ణయం
- అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** 22ఎ నిషేధిత జాబితా నుండి భూములను తొలగించే ప్రక్రియను మరింత సరళతరం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భూ ఆక్రమణ, 22ఎ జాబితా నుండి తొలగింపు అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సమాధానమిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూములను తొలగించేందుకు ఇప్పటికే మెమోను

మిగతా 2లో...

## తక్కువ ధరల్లో జనరిక్ పశు ఔషధాలు...



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 150 పశు ఔషధ విక్రయ కేంద్రాలును మొదటి దశలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పశుపోషకులకు తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలు అందించడంతో పాటు జంతువుల చికిత్స ఖర్చులను గణనీయంగా తగ్గించగలమన్నారు. గ్రామ స్థాయి గొర్రెల పెంపక సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ కేంద్రాలు నిర్వహించబడతాయని, మహిళా సభ్యులకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆశావహ జిల్లాల్లో ఒక్కో కేంద్రానికి రూ. 1.5 లక్షల ప్రత్యేక సహాయం అందిస్తామని వెల్లడించారు. యూనిట్‌కు రూ. 3.61 లక్షల వ్యయంతో మొత్తం రూ. 5.41 కోట్ల ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, కొనుగోలు మరియు నిల్వలపై 20 శాతం ప్రోత్సాహకం, విక్రయాలపై 20 శాతం మార్జిన్ లభిస్తుందని తెలిపారు. ౹ావీదీ× సమన్వయంతో నాణ్యత నియంత్రణ, సరఫరా నిర్వహణ జరుగుతుందని, ఈ కేంద్రాలు పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించబడతాయని, అన్ని లావాదేవీలు౹ూాూ వ్యవస్థ (పాయింట్ ఆఫ్ సేల్) ద్వారా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, పశుసంవర్ధక రంగం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఖాళీ భూముల పన్ను తగ్గింపు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



(మొదటి పేజీ తరువాయి)

భవన నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ అయ్యే వరకు ఖాళీ స్థలంపై ఇప్పటివరకు చెల్లిస్తున్న పన్నులో కేవలం 50 శాతం మాత్రమే వసూలు చేసేలా కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ సవరణలతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రోత్సాహం లభిస్తుందని, నిర్మాణ రంగంలో పెట్టుబడులు పెరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. భవన నిర్మాణ అనుమతి ఇచ్చిన తేదీ నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ మంజూరు చేసే వరకు ఈ పన్ను రాయితీ వర్తిస్తుందని వివరించారు.

ఈ బిల్లును రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వాగతించారు. ఈ నిర్ణయం వల్ల రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం లభించడంతో పాటు, నగరాలు--పట్టణాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. చర్చల అనంతరం ఈ సవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది.

## గ్లోబల్ ఇండీ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా అవార్డులకు ఎంపికైన పట్టణ ప్రముకులు




**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** గ్లోబల్ ఇండీ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా, దాశరథి థియేటర్ సంయుక్త నిర్వహణ లో ఈనెల 20 న హైదరాబాద్ లోని దాశరథి థియేటర్ లో సినీ రంగంలో ప్రతిభ చూపుతున్న వ్యక్తులకు
అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించనున్న క్రమంలో, తెనాలి లో షార్ట్ ఫిలింస్ దర్శకత్వంలో తనకంటూ ఓగుర్తింపు తెచ్చుకున్న కనపర్తి రత్నాకర్, రీబూట్ షార్ట్ ఫిలిం నిర్మాత, రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ లు, గ్లోబల్ ఇండి ఫిలిం పెస్టివల్ అవార్డులు అందుకోనున్నట్లు దర్శకులు రత్నాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.
మంగళవారం నిర్వాహకుల నుంచి ధృవీకరణ పత్రాలను అందుకున్నారు
ది బెస్ట్ అవార్డ్స్ ఆఫ్ ఎక్స్ లెన్సీ అవార్డులకు తెనాలి కి చెందిన ఈదర టాకీస్ అధినేత, రోటరీ క్లబ్ ప్రముఖులు ఈదర వేంకట పూర్ణ చంద్, కనపర్తి రత్నాకర్ లు ఎంపికయ్యారు. .
ఇటీవల ఎడ్యుకేషన్ నేపథ్యం లో రత్నాకర్ దర్శకత్వం లో రీబూట్ అనే సందేశాత్మక షార్ట్ ఫిలిం నిర్మించినందుకు ఈదర పూర్ణచంద్,
వరల్డ్ రికార్డ్ హోల్డర్ కనపర్తి రత్నాకర్ సినిమా శిశిరం చిత్రానికి దర్శకత్వం




వహిస్తున్నారు. విడుదల కాక ముందే ఈ చిత్రం లోని భక్తి పాట మూడు కనులు చాలవా ముక్కంటి సోషల్ మీడియాలో ట్రెండింగ్ సృష్టించింది. అందుకు గాను బెస్ట్ మ్యూజికల్ వీడియో విభాగం లో కనపర్తి రత్నాకర్ ఎంపికైనట్లు వివరాలను తెలిపారు.
తనను ప్రోత్సహిస్తున్న శ్రీకృష్ణ ఆర్ట్స్ నిర్మాతలు వెంకట్ ప్రసాద్ అమిరినేని, సాధు చలపతి, కన్నెగంటి రవి, అనిల్ కుమార్, ఈదర టాకీస్ బ్యానర్ అధినేత ఈదర వేంకట పూర్ణ చంద్ లకు ఆయా చిత్ర యూనిట్ సభ్యులకు రత్నాకర్
ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే రీబూట్ షార్ట్ ఫిలిం నాలుగు ఫిల్మ్ ఫెస్టివల్స్ లో అవార్డులు గెలుపొందడం సంతోషకరమన్నారు.

# ఏపీ @ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

(మొదటి పేజీ తరువాయి)

అలాగే సొంత భూముల్లో ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునేవారికి అదనపు ప్రోత్సాహకాలు అందించే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**ఐకానిక్‌గా విశాఖలో 'భారత్ మండపం'** : విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లి, హార్స్‌లీ హిల్స్ వంటి క్లస్టర్లు ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయా క్లస్టర్లలో షాపింగ్ మాల్స్, హోటల్స్ వంటివి వస్తే పర్యాటకుల్ని మరింతగా ఆకట్టుకోవచ్చని చెప్పారు. విశాఖలో భారత్ మండపం వస్తోందని అది ఐకానిక్‌గా నిలిచేలా చూడాలన్నారు. దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా నిలవాలన్నారు. అలాగే ప్రతీ జిల్లాలో శిల్పారామాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ, ఏలూరు లాంటి ప్రాంతాలు సహా రాష్ట్రంలో మరిన్ని హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. 50 వేల రూములు లక్ష్యం కావాలన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి మెగా ఈవెంట్లు కూడా జరగాల్సి ఉందన్నారు. స్పోర్ట్స్ సిటీ, క్రియేటివ్ సిటీ ఎకో సిస్టం లాంటివి రాష్ట్రంలో నెలకొనాలన్నారు. హెల్త్ టూరిజం కూడా గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. తిరుపతిలో కలినరీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై ఏపీలోని ఆహార రంగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని, హాస్పటాలిటీలో డీమ్డ్ యూనివర్సిటీ వంటి వాటిని ప్రమోట్ చేయాలని సీఎం చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లోనూ విప్లవాత్మకమైన మార్పులు అందిపుచ్చుకోవాలన్నారు. ఆక్వాకల్చర్‌లో వాల్యూ అడిషన్ జరిగినప్పుడే, అమెరికాకు ఎగుమతులు మళ్లీ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దీంతో డైరీ, పౌల్ట్రీ, లైవ్ స్టాక్, మీట్ ఎగుమతులూ పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతిని మ్యారేజ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దాలన్ని సీఎం సూచించారు.

**ఉద్యోగాల వివరాలతో నైపుణ్యం పోర్టల్** : ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష చేస్తానని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన ప్రాజెక్టులతో పాటు సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఒప్పందం జరిగిన ప్రాజెక్టుల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. కార్యకలాపాలు ప్రారంభించే తేదిని కూడా



స్పష్టంగా పేర్కొనాలన్నారు. ఇప్పటివరకు యువతకు లభించిన ఉద్యోగాల వివరాలు నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించాలని సూచించారు. ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలిసేలా రియల్ టైమ్‌లో అప్డేట్ చేయాలన్నారు. త్వరలో వేర్ హౌసింగ్ పాలసీని కూడా తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. విశాఖ, విజయవాడ తిరుపతి నగరాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు జరగ్గా మొత్తం రూ. 9,03,726 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 8,58,082 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**15వ ఎస్ఐపీబీలో ఆమోదం తెలిపిన ప్రాజెక్టులు:**

1. యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ, శ్రీ సత్యసాయి జిల్లాలో సోలార్ విద్యుత్ పార్క్, రూ. 1,200 కోట్ల పెట్టుబడి, 690 మందికి ఉద్యోగాలు.
2. క్రోమా ఆటార్ ఇంటర్నేషనల్, పల్నాడు జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ , రూ. 2,000 కోట్ల పెట్టుబడి, 5 వేల మందికి ఉద్యోగాలు.
3. క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వల్వ్ ప్రైవేట్ లిమిటెడ్, అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ. 1,391 పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు
4. క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ ప్రైవేట్ లిమిటెడ్, అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ. 1,391 పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు
5. రెన్యూ ఫోటో వోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో సోలార్ హైబ్రీడ్ ప్రాజెక్టు, రూ. 1,461 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉద్యోగాలు
6. ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ. 4,500 కోట్ల పెట్టుబడి, 3,100 మందికి ఉద్యోగాలు
7. అడ్వాన్స్డ్ సిస్టమ్స్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖలో సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ఫెసిలిటీ ప్రాజెక్టు, రూ. 2,387.81 కోట్ల పెట్టుబడి, 1,000 మందికి ఉద్యోగాలు
8. కంపాస్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, తూర్పు గోదావరి జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ. 101.28 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉద్యోగాలు
9. ఆకేసియా హోటల్స్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ. 330 కోట్ల పెట్టుబడి, 372 మందికి ఉద్యోగాలు
10. వీరాంజనేయ హాస్పిటాలిటీ, విశాఖలోని రుషికొండలో పర్యాటక ప్రాజెక్టు, రూ. 89.32 కోట్లు పెట్టుబడి, 150 ఉద్యోగాలు
11. అక్షయ హోటల్స్ అండ్ రిసార్ట్స్ , బాపట్ల జిల్లాలో టూరిజం ప్రాజెక్టు, రూ. 54.02 కోట్ల పెట్టుబడి, 80 మందికి ఉద్యోగాలు
12. ఎకో ఐఎస్ఎల్ఈ రిసార్ట్స్, అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ. 262.87 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
13. సైబర్ సిటీ బిల్డర్స్ ఁ డెవలపర్స్, దివ్యశ్రీ హోల్డింగ్స్ కన్సార్షియం, తిరుపతిలో పర్యాటక ప్రాజెక్టు, రూ. 1,226.32 కోట్ల పెట్టుబడి, 1,500 మందికి ఉద్యోగాలు
14. కేపీసీ ప్రాజెక్టు లిమిటెడ్, విశాఖలో టూరిజం ప్రాజెక్టు, రూ. 280.51 కోట్ల పెట్టుబడి, 310 మందికి ఉద్యోగాలు
15. రుషికొండ బీచ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖలో పర్యాటక ప్రాజెక్టు, రూ. 424.20 కోట్ల పెట్టుబడి, 450 మందికి ఉద్యోగాలు
16. ఎస్వీఎస్ కనస్ట్రక్షన్స్ , పర్యాటక ప్రాజెక్టు, రూ. 104 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు
17. రాధికా వెజిటబుల్ ఆయిల్స్ లిమిటెడ్ , విజయనగరం జిల్లాలో పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్, రూ. 240 కోట్ల పెట్టుబడి, 304 మందికి ఉద్యోగాలు
18. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్, తిరుపతి జిల్లా చంద్రగిరిలో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, రూ. 209.68 కోట్ల పెట్టుబడి, 35 మందికి ఉద్యోగాలు
19. ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్, చిత్తూరు జిల్లాలో డైరీ ప్రాసెసింగ్ యూనిట్, రూ. 786.15 కోట్లు, 1,000 మందికి ఉద్యోగాలు
20. వారీ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అనకాపల్లి జిల్లాలో లీథియ అయాన్ సెల్స్ గిగా ఫ్యాక్టరీ, రూ. 8,175 కోట్లు పెట్టుబడి, 3 వేల మందికి ఉద్యోగాలు
21. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్, రూ. 314.66 కోట్లు, 780 మందికి ఉద్యోగాలు
22. నాన్ గ్రీన్ మెట్ ప్రైవేట్ లిమిటెడ్, నాయుడుపేటలో లిథియం అయాన్ బ్యాటరీ ప్రాసెసింగ్ యూనిట్, రూ. 1,366 కోట్లు, 340 మందికి ఉద్యోగాలు
23. బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, అనకాపల్లి జిల్లాలో ఎండీఎఫ్ బోర్డు తయారీ యూనిట్, రూ. 58.19 కోట్లు
24. సిరి బయోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్టీఆర్ జిల్లా పౌల్ట్రీ, ష్రింప్, ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్, రూ. 37 కోట్ల పెట్టుబడి, 74 మందికి ఉద్యోగాలు
25. సిరి బయోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సత్యసాయి జిల్లాలో పౌల్ట్రీ, ష్రింప్, ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్, రూ. 22 కోట్ల పెట్టుబడి, 37 మందికి ఉద్యోగాలు
26. ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్, నెల్లూరు జిల్లాలో డిఫెన్స్ ఎక్స్‌ప్లోజివ్స్ తయారీ యూనిట్, రూ. 500 కోట్ల పెట్టుబడి, 2,050 మందికి ఉద్యోగాలు
27. స్కై స్టోరేజ్ లిమిటెడ్, విశాఖ జిల్లాలో వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్ యూనిట్, రూ. 106 కోట్ల పెట్టుబడి, 285 మందికి ఉద్యోగాలు

## తొలి విడతలో 61 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా సెకండరీ ఆసుపత్రుల అప్ గ్రేడ్ కోసం 40 వరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయని, అందులో విజయవాడ శివారులోని గన్నవరం, నెల్లూరు జిల్లా కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లాలోని కోవూరు ఆసుపత్రుల ప్రతిపాదనలు కూడా ఉన్నాయని చెప్పారు. మంగళగిరి, పిఠాపురంలోని 30 పడకల సి. హెచ్. సిలను 100 పడకలు, చింటూరులోని 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు.

**రూ.1,518 కోట్లతో ఆసుపత్రుల భవన నిర్మాణాలు!** : 2014-19లో 81 ఆసుపత్రుల పడకల సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా అందుకు తగ్గట్లు గత ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు జరగలేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. సభ్యురాలు అఖిలప్రియ మంత్రిగా ఉన్న సమయంలో ఆళ్లగడ్డ 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసినా పనులు జరగకుండా ఉంటే కూటమి ప్రభుత్వం వాటిని పూర్తిచేసిందని మంత్రి చెప్పారు. 188 ఏరియా/సి. హెచ్. సీల్లో అవసరమైన



నిర్మాణాలను రూ. 1,518.80 కోట్ల (నాబార్డు)తో చేపట్టామన్నారు. ఇందులో రూ. 111 కోట్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇందులో 60 ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని చెప్పారు.

**4 జిల్లాల్లో క్రిటికల్ కేర్ బ్లాక్స్ ఏర్పాటుపై కేంద్రానికి ప్రతిపాదనలు** : రాష్ట్రంలో రూ. 600 కోట్లతో జిల్లాకొక్కటి చొప్పున 24 క్రిటికల్ కేర్ బాక్స్ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఇందులో 14చోట్ల నిర్మాణాలు పూర్తయ్యే దశకు చేరుకున్నాయన్నారు. అదనంగా చిత్తూరు, అమలాపురం, అన్నమయ్య, పోలవరం జిల్లాలకు కూడా క్రిటికల్ కేర్ బ్లాక్స్ ను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు.

**ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు!** : కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెటులో ప్రతి వంద కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ నిర్మించాలని ప్రతిపాదించినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రమాదాలకు గురైనవారు ప్రాణాలు కోల్పోకుండా చూసే చర్యలో బాగంగా అవసరమైనచోట్ల ట్రామా సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఎమ్మెల్యేలు అఖిల ప్రియ,ముప్పిడి వెంకటేశ్వరరెడ్డి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, జ్యోతుల నెహ్రూ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలిచ్చారు.

**రూ.54 లక్షల నిర్మాణ పనుల పూర్తి!** : గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలం రుద్రపాక గ్రామంలోని కొత్త ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. రూ. 1.94 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనుల్లో రూ 54 లక్షల పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయని సభ్యుడు వెనిగళ్ల రాము అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానమిచ్చారు.

## 22ఎ జాబితా నుండి భూముల తొలగింపు మరింత సరళతరం



(మొదటి పేజీ తరువాయి)

జారీ చేశామని, ఇందులో ఐదు రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కలుగజేసుకొని 22ఎ నిషేధిత భూముల సమస్య రాష్ట్ర మంతా ఉందని, వీటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా మంచి మార్గదర్శకాలు కూడా ఇచ్చిందని, ఇవి అమలయ్యేలా చూడాలని మంత్రి అనగానిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామన్నారు. తమ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తాను, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకుంటూ ఒక టీమ్ గా ఏర్పడి 22ఎ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు. పేదలకు లబ్ధి జరిగేలా, సామాన్యులు నష్టపోకుండా ఉండేలా 22ఎ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించమని ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు మార్గనిర్దేశం చేశారని, తాము ఆ దిశగా పని చేస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో 22ఎ భూముల తొలగింపునకు ఇచ్చిన ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపడతారని చెప్పారు. తిరువూరు మండలంలోని రామన్న పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణ పై ప్రశ్న అడగగా ఆ భూములకు సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నాయని, కోర్టు తీర్పు వచ్చేంతవరకు ఎదురు చూడాల్సి ఉందన్నారు. అలాగే విశాఖలో మాజీ సైనికోద్యోగులకు అసైన్డ్ చేసిన భూముల అమ్మకాలకు సంబంధించి బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మాజీ సైనికోద్యోగులకు కేటాయించిన భూములను పదేళ్ల తర్వాత వారు గానీ, వారి వారసులు గానీ అమ్ముకోవచ్చని, అయితే అలా కేటాయించిన భూముల్లో నీటి వనరులు ఉంటే కొన్ని సుప్రీంకోర్ట్, హైకోర్టు తీర్పుల రీత్యా, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని, అందుకే వాటిని నిషేధిత జాబితాలో పెట్టినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు-2026కు ఆమోదం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో నేడు'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు - 2026' కు ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ తరపున పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులందరూ బిల్లును స్వాగతించారు.

బిల్లులోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే గతంలో పంచాయతీరాజ్ సంస్థల్లో ఓటు హక్కుపొందడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. దీనివల్ల జనవరి 2న 18 ఏళ్లు నిండిన యువత మరో ఏడాది వేచి చూడాల్సి వచ్చేది. తాజా సవరణ ప్రకారం, ఏడాదికి నాలుగు సార్లు (జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, మరియు



అక్టోబర్ 1) ఓటు హక్కు నమోదుకు అవకాశం కల్పించారు. అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్ర చట్టం ఇప్పటికే ఈ నాలుగు తేదీల విధానాన్ని అమలు చేస్తోంది. మున్సిపాలిటీల్లో కూడా ఇదే విధానం ఉంది. ఇప్పుడు పంచాయతీరాజ్ సంస్థలను కూడా వీటికి అనుసంధానించడం ద్వారా రాష్ట్రంలో ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డిసెంబర్ 23, 2025న ఈ అంశంపై ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో దీనికి శాసనసభ చట్టబద్ధత కల్పించింది.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి (నెల్లిమర్ల), ఎన్. ఈశ్వరరావు (ఎచ్చెర్ల), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమహేంద్రవరం రూరల్) పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని వారు సూచించారు. సభ్యుల సూచనలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

సభ్యులందరి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు - 2026కి ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

## విశాఖలో అంతర్జాతీయ యుద్ధనౌకల పరేడ్

(మొదటి పేజీ తరువాయి)

పరిశోధన నౌకలు, మరో 7 అంతర్జాతీయ యుద్ధ నౌకలు పాల్గొనడం విశేషం.

ఆర్కే బీచ్‌ను ప్రధాన కేంద్రంగా చేసుకుని సిటీ పరేడ్, నౌకాదళ విన్యాసాలు, ఫైర్ షోలు, డ్రోన్ షోలు నిర్వహించగా వేలాది మంది వీక్షకులను ఆకట్టుకున్నాయి.

**ప్రజలకు ప్రత్యేక ఏర్పాట్లు** : నగరం నుంచి బీచ్ రోడ్డుకు వచ్చే వారు కేజీహెచ్ డౌన్, పందిమెట్ట డౌన్, పాండురంగాపురం డౌన్, వుడా పార్కు మార్గాల ద్వారా విన్యాసాల ప్రాంగణానికి చేరుకోవచ్చని అధికారులు తెలిపారు.

ఏపీఐఐసీ స్థలం, కోస్టల్ బ్యాటరీ, ఏయూ మైదానాల్లో వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. బీచ్‌కు రాలేని



వారికి సిటీ సెంట్రల్ పార్క్, వుడా పార్క్, సిరిపురం కూడలి గురజాడ ప్రాంగణంలో భారీ ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేశారు.

ఆర్కే బీచ్ నుంచి సబ్‌మెరైన్ మ్యూజియం వరకు 15 బ్లాకులను ఏర్పాటు చేయగా, ఆయా బ్లాకులకు అతిథులు, నౌకాదళ ఉద్యోగులు, ఇతర ముఖ్యులకు కేటాయించారు. బ్లాకుల్లోకి ప్రవేశించేందుకు ప్రతి ఒక్కరికీ పాస్ తప్పనిసరి చేశారు.

యుద్ధనౌకల పరేడ్‌ను తిలకించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ "అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష ప్రపంచ దేశాల మధ్య ఐక్యతకు, పరస్పర సహకారానికి ప్రతీక. భారత నౌకాదళం ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ సమర్థంగా పనిచేస్తోంది" అని



ప్రశంసించారు.

విశాఖ సాగర తీరానికి భారీగా తరలివచ్చిన స్థానికులు, పర్యాటకులు యుద్ధనౌకల పరేడ్‌ను కనులారా వీక్షించారు.

# ఐ.ఈ.ఆర్.పీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి



**● నోబుల్ టీచర్స్ అసోసియేషన్**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సుప్రీం కోర్టు తీర్పు ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలోని భవితా కేంద్రాల్లో పనిచేస్తున్న ఐ.ఈ.ఆర్.పీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులను వెంటనే రెగ్యులర్ చేస్తూ పే స్కేల్స్ అమలు చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును, పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది.

రాష్ట్రవ్యాప్తంగా 1305 మంది స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు భవితా కేంద్రాల్లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ తరహా ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి, ప్రభుత్వ పే స్కేల్స్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే వివిధ సొసైటీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అధిక పనిభారం ఉందని, మహిళా ఉపాధ్యాయులను వార్డెన్ పోస్టుల నుంచి మినహాయించాలని, పీఈటీ ఉపాధ్యాయులను పీడీ ఉపాధ్యాయులుగా ఉపగ్రేడ్ చేయాలని కోరారు.

ఈ అంశాలపై స్పందించిన పల్లా శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల సమస్యలను పరిశీలించి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలువురు స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# 21 రోజులలోపు కార్పొరేషన్ లో జనన, మరణాలు ఉచితంగా నమోదు



**● నగర కమిషనర్ వెల్లడి**
**● నూతన మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జనన, మరణాలు జరిగిన 21 రోజులలోపు ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, 21 రోజుల అనంతరం నిర్దేశిత ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని, జనన, మరణ నమోదులపై రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జిఓఎంఎస్ 28 ద్వారా నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనన, మరణాలు 21 రోజులలోపు నమోదు చేసుకోకుంటే రూ.25 అపరాధ రుసుంతో 30 రోజులలోపు చేసుకోవచ్చన్నారు. సంవత్సరంలోపు నమోదు చేసుకోవాలంటే రూ.250 అపరాధ రుసుంతోపాటు, జిల్లా జనన మరణ రిజిస్ట్రార్ అనుమతి పొందాలన్నారు. సంవత్సరం తర్వాత నమోదు చేయాలంటే జిల్లా మేజిస్ట్రేట్ లేదా ఆర్డీఓ వారి వ్రాత పూర్వక అనుమతి, రూ. 5వందల అపరాధ రుసుంతో మాత్రమే నమోదుకి అవకాశం ఉందన్నారు. అలాగే బిడ్డ పుట్టిన రోజు నుండి 1 సంవత్సరంలోపు బిడ్డ పేరుని ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, 1 సంవత్సరం తర్వాత అయితే రూ.250 అపరాధ రుసుం చెల్లించాలని తెలిపారు. కనుక నగర ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జనన, మరణ నమోదులు నిర్దేశిత కాలంలో చేసుకోవాలని కోరారు.

# బాలికపై హత్యాచారం.. చెరువులో నిందితుడు కులవర్ధన్ మృతదేహం



**మదనపల్లె(జర్నలిస్ట్ ఫైల్) :** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం కనసానివారిపల్లె చెరువులో యువకుడి మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడిని మదనపల్లెలో బాలికపై అత్యాచారం చేసి హతమార్చిన కేసు నిందితుడు కులవర్ధన్‌గా నిర్ధారించారు. చెరువు నుంచి మృతదేహాన్ని బయటకు తీసి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కులవర్ధన్ ఎలా చనిపోయాడన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

**ఏం జరిగిందంటే.. :** స్థానికులు, బాధితులు తెలిపిన మేరకు.. మదనపల్లె పట్టణానికి చెందిన ఓ బాలిక (7) రెండో తరగతి చదువుతోంది. సోమవారం బడికి సెలవు కావడంతో ఇంటి దగ్గరే ఉంది. పనికి వెళ్లిన ఆమె తల్లి సాయంత్రం 4.30 గంటలకు ఇంటి వద్ద ఉన్న తన తండ్రికి ఫోన్ చేసి పాప గురించి అడగ్గా, చిన్నారి ఇంట్లో లేదని తెలిపారు. స్నేహితుల ఇళ్ల వద్ద ఆడుకోడానికి వెళ్లిందేమో అని మొదట భావించారు. ఎంతసేపటికీ రాకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే రంగంలోకి దిగి గాలింపు మొదలుపెట్టారు. స్థానికంగా వాట్సప్ గ్రూపుల్లో బాలిక ఆచూకీ తెలిస్తే చెప్పాలని పోస్టు చేశారు. బాలిక ఎదురింట్లో ఉంటున్న కులవర్ధన్ (30)కు నేర చరిత్ర ఉందని తెలియడంతో రాత్రి 1.30 గంటలకు పోలీసులు అతడి ఇంట్లో గాలించడానికి వెళ్లారు. తలుపు కొట్టినా తీయకపోవడంతో కానిస్టేబుళ్లు కిటికీలోంచి చూశారు. కులవర్ధన్ పడుకుని కనిపించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాలిక చివరిసారిగా కుల వర్ధన్‌తోనే కనిపించిందని ఆమె తాత చెప్పడంతో మంగళవారం ఉదయం 7 గంటలకు మళ్లీ అతడి ఇంటికి వచ్చి తలుపులు బద్దలు కొట్టి చూడగా డ్రమ్ములో చిన్నారి విగతజీవిగా ఉండటాన్ని గుర్తించారు.

# అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు





**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, బజార్లు, వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. పండగ సమయాల్లో భారీ డిస్కౌంట్లు అందజేస్తూ చేనేత వస్త్రాల వినియోగం పెంచడంతో పాటు నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పించడమే కాకుండా ఆదాయం ఆర్జించేలా చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అసెంబ్లీకి, శాసనమండలికి వస్తున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచే లక్ష్యంతో గురువారం నుంచి బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ ఆప్కో ఆధ్వర్యంలో 12 స్టాళ్లను చేనేత, జౌళి శాఖాధికారులు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తయారవుతున్న ప్రఖ్యాతగాంచిన చేనేత ఉత్పత్తులను ఈ స్టాళ్లలో విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నారు. పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు ఇంటిల్లపాది వినియోగించుకునే రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి అందుబాటులో ఉంచనున్నారు. లుంగీలు, టవళ్లు, దుప్పట్లు, ఇతర చేనేత వస్త్రాలను సైతం అమ్మకానికి పెట్టనున్నారు. గురువారం ఈ స్టాళ్లను ప్రారంభించి, అమ్మకాలు ప్రారంభించనున్నారు. అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం పరిశీలించారు. ఏయే వస్త్రాలు విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే ప్రపంచ ప్రఖ్యాతగాంచిన చేనేత వస్త్రాలను, పట్టు చీరలను అమ్మకానికి పెట్టాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. చేనేత స్టాళ్లతో పాటు ఫొటో స్టాల్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. చేనేత దుస్తుల వినియోగం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు దంపతులు, మంత్రి నారా లోకేశ్ దంపతులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహా పలువురు ప్రముఖులు చేనేత ఎగ్జిబిషన్లు సందర్శన, వారు చేనేత వస్త్రాల కొనుగోలు చేసిన, ధరించిన దృశ్యాలను ఈ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. నేతన్నలతో సీఎం చంద్రబాబు నాయుడు సంభాషిస్తున్న దృశ్యాలు కూడా ఎగ్జిబిషన్లో ప్రదర్శనకు పెట్టారు.

**చేనేత అమ్మకాలు పెంచడమే లక్ష్యం : మంత్రి సవిత :** నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికవృద్ధి కలిగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి చేనేత వస్త్రాల అమ్మకం, వినియోగం పెంచేలా చేనేత ఎగ్జిబిషన్లు, బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ చిన్న వేడుకగాని, పండుగాని వచ్చినా ప్రత్యేక డిస్కౌంట్లతో చేనేత దుస్తుల అమ్మకాలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఆప్కో ఆధ్వర్యంలో 12 చేనేత స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం నుంచి వచ్చే నెల ఏడో తేదీ వరకూ ఈ స్టాళ్లు నిర్వహిస్తామన్నారు. చేనేత దుస్తుల వినియోగం పెంచడమే లక్ష్యంగా ఈ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో వస్తుంటారన్నారు. వారంతా చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం ద్వారా, నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ప్రజలంతా వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించడం ద్వారా సంప్రదాయమైన చేనేత వృత్తికి వెన్నుదన్నుగా నిలిచేవారవుతారని మంత్రి సవిత తెలిపారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాస్తే విజయం మీదే

**● ఇంటర్ విద్యార్థులూ విజయీభవ...**
**● ఇంటర్మీడియట్ విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్**



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** "ఇంటర్మీడియట్ విద్యార్థులు అందరూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆకాక్షించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా బుధవారం వసతి గృహాల్లో ఉండి ఇంటర్మీడియట్ కు పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటాయని అన్నారు. జిల్లాలో 87 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మొత్తం 68,898 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని తెలిపారు. వీరందరిలోనూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు టాపర్స్ గా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని ఇప్పటి వరకు చదివిన సబ్జెక్టులను క్షుణ్ణంగా పునఃశ్చరణ చేయాలని సూచించారు. ఎటువంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రశాంతంగా పరీక్షలు రాసినప్పుడు మాత్రమే పూర్తి స్థాయిలో పరీక్షలు చక్కగా రాయగలమని అన్నారు. ఈ రెండు రోజులు మరింత ప్రశాంతత పొందాలని చెప్పారు. బాగా తెలిసిన జవాబులను ముందుగా రాయడం వలన మన మీద మనకు విశ్వాసం పెరుగుతుందని అన్నారు. భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత కీలకమని ఈ పరీక్షలను ఎవరు అశ్రద్ధ చేయవద్దని సూచించారు. బాగా చదవలేదని భయం కూడా అవసరం లేదని ప్రశాంత వాతావరణంలో రాయడం వలన వచ్చిన జవాబులు బాగా రాయగలమని అన్నారు. ఈ పరీక్షలు ఉన్నత స్థాయి విద్యా ఉద్యోగ అవకాశాలకు పునాది వంటిదని గ్రహించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయి పరీక్షలు అనేకం ఉన్నాయని వాటిలోనూ పోటీ పడాలని సూచించారు. భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లోనూ అశ్రద్ధ చేయవద్దని అత్యుత్తమ మార్కులు సాధించుటకు కృషి చేయాలని చెప్పారు. వసతి గృహాల్లో ఉండి చదివిన అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత పదవుల్లో ఉన్నారని, వసతి గృహ విద్యార్థులు ఎవరికి తీసిపోరని నమ్మకం ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలని, కృషి, పట్టుదల ఉండాలని, అవి జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకు వెళ్తుందని హితబోధ చేశారు. మన జీవితం మన చేతుల్లో ఉందని మనలో సాధించాలనే పట్టుదల ఉంటే సాధించగలమని చెప్పారు. జీవితంలో ఏమి కావాలి అనుకుంటున్నామో దానిని విజులైజేషన్ చేసుకోవాలని తద్వారా ప్రతి రోజు ప్రేరణ పొందాలని, అందుకు తగిన విధంగా కృషి చేయాలని అప్పుడు తప్పకుండా సాధించగలమని అన్నారు. ప్రతి ఒక్కరూ టాపర్ గా నిలవడానికి ఆలోచన చేయాలని ప్రేరణ కల్పించారు. వసతి గృహంలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని అదే నా ఆశయమని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో గుంటూరు జిల్లా టాప్ ర్యాంకులో నిలవాలని, వసతిగృహంలో చదివిన గుంటూరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులలో నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలు పనులు నాణ్యతగా ఉండేటట్లు చూడాలి




**● ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి**
**● గుంటూరు నగర కమిషనర్ ఆదేశం**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎస్ఈ, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ తొలుత కాంట్రాక్టర్ల సమస్యలు వారిని అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ త్వరలో సమస్యల పరిష్కారానికి మెరుగైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో వార్డ్ ల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. కొందరు పనులను అసంపూర్తిగా చేస్తున్నారని, నిర్మాణ సామగ్రి కూడా రోడ్ల మీద వేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని తమ దృష్టికి తెస్తున్నారన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను నిధి పోర్టల్ ల్లో అప్ లోడ్ చేయడంపై ఇటీవల జిఎంసి అకౌంట్స్, ఆడిట్, ఇంజినీరింగ్ అధికారులకు శిక్షణ ఇప్పించామన్నారు. అత్యవసర పనులు మినహా అగ్రిమెంట్, వర్క్ ఆర్డర్ లేకుండా చేపట్టవద్దని స్పష్టం చేశారు. నిర్మాణ పనులకు జిఎంసి ట్రీట్ చేసిన త్రాగునీటిని అందించడం సాధ్యం కాదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశంలో ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండా రమేష్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# రాజమండ్రి జైలు నుంచి అంబటి రాంబాబు విడుదల



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మాజీ మంత్రి అంబటి రాంబాబు నుంచి విడుదలయ్యారు. సంక్రాంతి లక్కీ డ్రా కేసులో బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. అయితే బుధవారం ఆయన జైలు నుంచి బయటకు రావడంతో వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ జైలు నుంచి తాను బయటకు రాకుండా చేయాలని కొందరు చాలా ప్రయత్నం చేశారని ఆరోపించారు. తన కుటుంబ సభ్యులను సైతం వేధించారని వ్యాఖ్యానించారు. బాధితులను లోపల వేశారని, క్రిమినల్స్‌ను వదిలేశారని, అన్నింటికీ దేవుడే సమాధానం చెబుతారని అంబటి తెలిపారు.

కాగా అంబటిపై రాష్ట్రంలో 36 కేసులు నమోదు అయ్యాయి. సీఎం చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు చేసిన కేసుతో పాటు గుంటూరులో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కేసు, సంక్రాంతి సందర్భంగా సత్తెనపల్లిలో నిర్వహించిన లక్కీ డ్రాలో అవకతవకలకు పాల్పడ్డారని నమోదైన కేసులోనూ ఆయనను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ మూడు కేసుల్లోనూ అంబటికి బెయిల్ మంజూరు అయింది. తాజాగా సంక్రాంతి లక్కీ డ్రా కేసులో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు.

# అస్సాంలో ఎస్ఆర్ విజయవంతం

**గౌహతి :** అస్సాంలో నిర్వహించిన ఓటర్ల జాబితాల ప్రత్యేక పరిశీలన (ఎస్ఆర్) విజయవంతమయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి కేవలం 500 మంది నుంచి మాత్రమే తమ పేర్లు చేర్చాలని, ఇతరులను మినహాయించాలనే విజ్ఞప్తులు వచ్చాయని ఆయన తెలిపారు. అస్సాంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను సమీక్షించడానికి మూడు రోజుల పాటు అక్కడ పర్యటించారు. అర్హులైన వారందర్నీ ఓటర్ల జాబితాలో చేర్చడం, అనర్హులైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించడం అనే ఏకైక ఉద్దేశ్యంతో అస్సాంలో ఎస్ఆర్ నిర్వహించినట్లు చెప్పారు. 'చట్టం ప్రకారం.. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణలను నిర్వహించడం తప్పనిసరి. కాబట్టి 12 రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్), అస్సాంలో ఎస్ఆర్ నిర్వహించాం' అని జ్ఞానేష్‌కుమార్ తెలిపారు.

# అదానీ ఆర్థిక మోసాలపై ఇటాలియన్ బ్యాంక్ విచారణ



**న్యూఢిల్లీ:** అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ గతంలో అదానీ గ్రూప్ ఆర్థిక మోసాలపై విడుదల చేసిన నివేదిక మరోమారు అంతర్జాతీయ స్థాయిలో తెరపైకి వచ్చింది. దీనిని ఆధారంగా చేసుకుని గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సన్నిహితులైన ఇద్దరు వ్యక్తుల ఖాతాలపై ఇటలీకి చెందిన అతిపెద్ద బ్యాంక్ ఇంటెసా సాన్‌పాలో అంతర్గత విచారణ చేపట్టింది. అదానీ గ్రూప్‌నతో సంబంధమున్న క్లయింట్ల ఆర్థిక లావాదేవీలను బ్యాంక్ నిశితంగా పరిశీలించిందని ఫైనాన్సియల్ టైమ్స్ బుధవారం ఓ కథనంలో వెల్లడించింది. వినోద్ అదానీ సహచరులైన తైవాన్‌కు చెందిన చాంగ్ చుంగ్ లింగ్, యుఎఇకి చెందిన నాసర్ అలీ షాబాన్ అహ్లీల ఖాతాల్లో కొన్ని అనుమానస్పద కార్యకలాపాలను ఆ బ్యాంక్ అధికారులు గుర్తించారు.

**రూ.27వేల కోట్లు నిలిపివేత..! :** సదరు వ్యక్తులు తాము ఎటువంటి తప్పు చేయలేదని వాదించినప్పటికీ.. వారి వివరణతో సంతృప్తి చెందని బ్యాంక్ యాజమాన్యం వారి ఖాతాలను నిలిపివేసిందని సమాచారం. ఆ బ్యాంక్ అంతర్గత మెమో ప్రకారం.. ఈ ఇద్దరు వ్యక్తులు హెడ్జ్ ఫండ్ల ద్వారా భారీ మొత్తంలో నిధులను కలిగి ఉన్నట్లు తేలింది. చాంగ్ చుంగ్ లింగ్ పేరు మీద 1 బిలియన్ డాలర్లు, నాసర్ అలీ షాబాన్ అహ్లీ పేరు మీద 2 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. దాదాపు రూ.27వేల కోట్ల విలువ చేసే ఈ నిధులు అదానీ గ్రూప్ కంపెనీలలోనే అత్యధికంగా పెట్టుబడిగా ఉన్నట్లు ఆ బ్యాంక్ అనుమానిస్తోంది. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ వంటి దేశాల్లోని డొల్లా కంపెనీలను ఉపయోగించి అదానీ షేర్ల అసలు యజమాని ఎవరనేది బయటకు తెలియకుండా ఈ లావాదేవీలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి.

**ఏమిటి ఈ వివాదం..? :** అదానీ గ్రూపులోని వ్యక్తులు తమ సన్నిహితుల ద్వారా రహస్యంగా సొంత కంపెనీ షేర్లను కొనుగోలు చేసి.. తద్వారా కృత్రిమంగా షేర్ ధరలను పెంచుతున్నారనే హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఈ బ్యాంక్ నివేదిక బలాన్ని చేకూరుస్తోంది. భారతీయ నియమ నిబంధనల ప్రకారం.. కంపెనీ ప్రమోటర్లు లేదా వారి సన్నిహితులు తమ వద్ద ఉన్న వాటాలను స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. కాగా.. దీనిపై అదానీ గ్రూపు స్పందిస్తూ.. తాము అన్ని చట్టాలను, నిబంధనలను పాటిస్తున్నామని పేర్కొంది. మరోవైపు అదానీ అవకతవకలపై సెబీ, ఆర్‌బిఐ తదితర రెగ్యులేటరీ సంస్థలు మిన్నకుండిపోతున్నాయని ప్రతిపక్షాలు, నిపుణులు విమర్శిస్తోన్న విషయం తెలిసిందే.

# 20 వేల ఎయిడెడ్ టీచర్లను క్రమబద్ధీకరించనున్న కేరళ

**తిరువనంతపురం :** కేరళ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేస్తున్న సుమారు 20,000మంది ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించనున్నట్లు కేరళప్రభుత్వం బుధవారం ప్రకటించింది. రెండు వారాల్లోగా ప్రతిపాదనలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయితే ఈ క్రమబద్ధీకరణపై తుది తీర్పు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం రిజర్వేషన్ల అమలు, ఉపాధ్యాయుల నియామకాలను ఆమోదించడం సహా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న న్యాయ సంక్లిష్టతలను పరిష్కరించడంలో భాగంగా ఈచర్య తీసుకున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టం 2017 ప్రకారం ఎయిడెడ్ పాఠశాలల్లో వారికి నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయడం తప్పనిసరన్నారు. గతంలో 1996 చట్టం ప్రకారం మూడు శాతం రిజర్వేషన్ ఉండేది. న్యాయ వివాదం కారణంగా ఎయిడెడ్ పాఠశాలల్లో కోటాను అమలు చేయడంలో జాప్యం చట్టపరమైన వివాదాలకు దారితీసిందన్నారు. "1996 నుండి రిజర్వేషన్లను పునరాలోచించి అమలు చేయాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించింది. అయితే అది ఇప్పటికే ఉన్న వేలాదిమంది ఉపాధ్యాయులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని ప్రభుత్వం వాదించింది. తర్వాత రాష్ట్రం అప్పీలు దాఖలు చేసిందని అన్నారు. డివిజన్ బెంచ్ తీర్పు ప్రకారం. 2021 తర్వాత నియమించబడిన ఉపాధ్యాయలును రోజువారీ వేతన స్థితికి తగ్గించినట్లు సమాచారం ఉంది" అని ఆయన అన్నారు. నాయర్ సర్వీస్ సొసైటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విభిన్న ప్రతిభావంతులకు కేటాయించిన పోస్టులను మినహాయించి, జనరల్ కేటగిరీ నియామకాలకు సుప్రీంకోర్టు అనుమతించింది. అయితే ఎన్ఎస్ఎస్ పాఠశాలలకు మంజూరు చేసిన ప్రయోజనాన్ని ఇతర ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు కూడా విస్తరించాలని కోరుతూ రాష్ట్రం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు. అయితే ఈ కేసును ఏప్రిల్‌కు వాయిదా వేసినట్లు చెప్పారు. రాష్ట్రం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది న్యాయ సలహా ఆధారంగా, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న స్పెషల్ లీవ్ పిటిషన్లు తుది ఫలితానికిలోబడి, ఇతర యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ఎన్ఎస్ఎస్ పాఠశాలల్లో జనరల్ కేటగిరీ ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం.. అన్ని ఎయిడ్ఎడ్ పాఠశాలల యాజమాన్యాలకు వర్తించేలా ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చట్టబద్ధంగా సాధ్యమైనంతవరకు చెస్తోందని ఇటీవల అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే.




## రగ్బీలో ఎం.ఎస్.ఆర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

ఈ నెల 15 వ తేదీన గన్నవరం బాలుర జెడ్పి హైస్కూల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ వారు నిర్వహించిన మూడవ జిల్లా స్థాయి రగ్బీ ఛాంపియన్షిప్ పోటీలలో కొత్తపేటలోని ఎం.ఎస్.ఆర్ హైస్కూల్ విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. శ్యామల చెప్పారు. గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్– 12 విభాగంలో ఉమ్మడి కృష్ణాజిల్లా రగ్బీ టోర్నమెంట్ కమ్ జిల్లా జట్టు ఎంపికలలో ఎం ఎస్ ఆర్ హై స్కూల్ బాలికలు ప్రథమ స్థానం మరియు బాలురు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఎం ఎస్ ఆర్ స్కూల్లో జరిగే వివిధ రకాల క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటు తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.రామారావు, ప్రెసిడెంట్ మద్ది సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ సేగు.రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ పి.శైలజ, ట్రెజరర్ జె.శ్రీనివాస్ , విజయం సాధించిన విద్యార్థులను, విజయానికి కీలక పాత్ర పోషించి అంకితభావంతో కూడిన శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్. మధుని ప్రత్యేకంగా అభినందించారు.

## రైతుల సంక్షేమం, మిల్లర్ల ప్రయోజనాలే లక్ష్యం..

- ఏపీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్



**విజయవాడ, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

రాష్ట్రంలో రైస్ మిల్లింగ్ పరిశ్రమకు సంబంధించి తమపై వచ్చిన ఆరోపణలను ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. సీఎంఆర్ విషయంలో రాష్ట్ర మంత్రులతో మిల్లర్లు కమిషన్ల కోసం బేరసారాలు కుదుర్చుకున్నారంటూ వచ్చిన కథనాల్లో ఎటువంటి వాస్తవం లేదని అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లూరి సూర్య ప్రకాశరావు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎవరితోనూ ఎటువంటి బేరసారాలు గానీ, కమిషన్ ఫిక్సింగ్‌లు గానీ జరపలేదని, మిల్లర్ల మీద ఎవరి ఒత్తిడి లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, బియ్యం సేకరణకు సంబంధించిన సమస్యలను అధికారులతోనూ, ప్రభుత్వ పెద్దలతోనూ చర్చించి పరిష్కరించుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమ అన్ని పార్టీలను సమదృష్టితో చూస్తుందని, కేవలం రైతుల సంక్షేమం, మిల్లర్ల ప్రయోజనాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకు సహకరించడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు, లక్షలాది మంది రైతులకు అండగా నిలుస్తున్న ఈ పరిశ్రమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని రాజకీయ వివాదాల్లోకి తమను లాగవద్దని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

## ఆగని బిసివై పార్టీ జోరు

- పార్టీ పదవుల నాలుగో జాబితా విడుదల
- కీలక కమిటీలలో నూతన నియామకాలు
- పార్టీ బలోపేతమే లక్ష్యం: బోడె రామచంద్రయాదవ్

**మంగళగిరి, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా భారతచైతన్య యువజన (బిసివై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ శరవేగంగా ముందుకు సాగుతున్నారు. పార్టీ పదవుల నియామకాలకు సంబంధించి, ఆయన సోమవారం నాడు నాలుగో జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పలు కీలక కమిటీలలో నూతన నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా, పార్టీ అత్యున్నత కమిటీ అయిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ)లో ఇద్దరు సభ్యులకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఒకరికి చోటు కల్పించారు. అలాగే, కాకినాడ జిల్లా కన్వీనర్‌గా ఒకరిని, వేమూరు నియోజకవర్గ కన్వీనర్‌గా మరొకరిని నియమించారు. పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి, ముఖ్యంగా యువతలోకి బలంగా తీసుకువెళ్లేందుకు సోషల్ మీడియా విభాగాన్ని పటిష్టం చేస్తూ, రాష్ట్ర సోషల్ మీడియా కో–కన్వీనర్‌గా ఒకరికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బోడె రామచంద్రయాదవ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావం ఉన్న నాయకులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని, ఈ నియామకాల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నూతనంగా నియమితులైన నాయకులందరూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.

## షోడశ గుణాభిరాముడు శ్రీరాముడు

- తెలుగు పండితులు డాక్టర్ దోనెపూడి నరేశ్ బాబు
- జూలేపల్లిలో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు

**కర్నూలు, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**



శ్రీరాముడు మర్యాద పురుషోత్తముడని, సకల గుణాభిరాముడైన శ్రీరాముడి నుండి ఈనాటి సమాజం నేర్చుకోవలసిన ఎన్నో విషయాలు ఉన్నాయని, రామాయణంలో శ్రీరాముడు 16 గుణాలతో శోభిల్లుతున్న లోకోత్తరమైన నాయకుడి చరిత్రను ఈనాటి సమాజం అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతో ఉన్నదని తెలుగు పండితులు డాక్టర్ దోనెపూడి నరేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోస్పాడు మండలం, జూలేపల్లి గ్రామంలోని శ్రీ సాయిబాబా మందిరం నందు ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు శ్రీమద్రామాయణంలోని లోకోత్తర నాయకుడైన శ్రీరామచంద్రుడి యొక్క చరిత్రను భక్తులకు వివరించారు. ధార్మిక వ్యాప్తి కోసం తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఉందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నున్న సుబ్బరాయుడు, కె కృష్ణమూర్తి, రెడ్డి మధు, అడపా వెంకటసుబ్బయ్య, కె శివ, మంజుల రాముడుతోపాటు స్థానిక భక్త సమాజాల సభ్యులు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళిక అమలుతో

# నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి





- ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయండి
- పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

పదో తరగతి పరీక్షలకు సంబంధించి వంద రోజుల ప్రణాళిక అమలు తో నూరు శాతం ఫలితాలను సాధించి ఉతీర్ణత శాతంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని విద్యార్థులు ధైర్యంగా పరీక్షలను ఎదురుకుని ఉత్తమ ఫలితాలను సాధించడం ద్వారా తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి పరీక్షల సమయం ఆసన్నమవుతున్న తరుణంలో విద్యార్థుల విద్యా బోదనను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం స్థానిక సూర్యారావుపేటలోని శ్రీ కర్నాటి రామమోహనరావు నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను పటమటలోని గోవిందరాజు ధర్మఈనాంట్రస్టు నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించిన సమయంలో పదవ తరగతి విద్యార్థులకు రోజువారి మేధా శక్తిని నిర్వహిస్తున్నారు. పరీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలిస్తూ గణితం, సైన్స్, సోషల్ స్టడీస్ కు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాదానాలను రాబట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుండి 11,200 ప్రైవేటు పాఠశాలల నుండి 16,000 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాసేందుకు సన్నద్ధం అవుతున్నాం న్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరేందుకు లోతైనా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ఆశించిన ఫలితాలు పొందగలుగుతారన్నారు. ఇష్టపడి నేర్చుకున్న విషయ పరిజ్ఞానం ఎప్పటికీ గుర్తుండి పోతుండన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎంతో మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టమైనా ఇష్టపడి చదివితే గుర్తుంటాయన్నారు. తమ పిల్లలు తమల కష్టపడకుండా ఉన్నత శికరాలు చేరుకోవాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకుని స్థిరపడాలనే ఆశతో ఎంతో మంది తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనని పదప తరగతి పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు అయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్న కీలక సమయంలో ఉపాధ్యాయులు సెలవులు వినియోగించవద్దన్నారు. విద్యార్థులకు వచ్చిన ఫలితాలు ఉపాధ్యాయులపై తల్లిదండ్రులలో గౌరవం పెంపొందేందుకు దోహదపడుతాయని అన్నారు. 10వ తరగతి ఫలితాలలో జిల్లాను అగ్రగామిగ నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట డిఇవో ఎల్. చంద్రకళ, శ్రీ కర్నాటి రామమోహనరావు నగర పాలక సంస్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సూర్యప్రభ, గోవిందరాజు ధర్మఈనాంట్రస్టు ప్రాధానోపాధ్యాయులు మురళి శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఆలపాటి నాగేశ్వరరావు మృతికి నివాళులు

**గన్నవరం, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

పశ్చిమగోదావరి జిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ కీర్తిశేషులు ఆలపాటి నాగేశ్వరరావు ఆకస్మిక మృతికి గన్నవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు సాయంత్రం 5:30 గంటలకు గన్నవరం మానవతా చైర్మన్ మదుపల్లి బాలకృష్ణ మూర్తి నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఆలపాటి నాగేశ్వరరావు మృతి యావత్ మానవతా సేవా సంస్థకు తీరని లోటు. వీరి అకాల మరణంతో ఒక మంచి సేవా భావం గల వ్యక్తిని కోల్పోయామని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలకృష్ణ మూర్తి, కన్వీనర్ కర్ర వరప్రసాద్, అధ్యక్షులు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వి.వి.కృష్ణమోహన్, ట్రెజరర్ పొట్లూరి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారు ముక్కామల సుబ్బారావు, సభ్యులు కనకాల వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ స్కాలర్షిప్ కు ఎంపికైన డా. ఎల్ హెచ్ ఆర్ కళాశాల విద్యార్థిని



**మైలవరం, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం బీకాం ప్రథమ సంవత్సరం విద్యార్థిని కుమారి పసుపులేటి డామిని సరయు రిలయన్స్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ కు ఎంపికైనది. 10అక్టోబర్ 2025 జరిగిన రిలయన్స్ స్కాలర్షిప్ కాంపిటీ టివ్ ఎగ్జామినేషన్లో మెరిట్ సాధించి 50 వేల స్కాలర్షిప్ కు ఎంపిక అవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇళ్ల రవి ప్రత్యేకగా అభినందించారు. అదే విధంగా మిగిలి న రెండు సంవత్సరాలు కూడా ఈ స్కాలర్షిప్ అందుతుందని , పి.జి లో కూడా ఈ స్కాలర్షిప్ వస్తుందని మొత్తం ఐదు విడతల్లో రెండు లక్షల యాభై వేలు ఆర్థిక సహాయం రిలయన్స్ సంస్థ ఈ స్కాలర్షిప్ అందిస్తుందని తెలియజేశారు. స్కాలర్షిప్ కి ఎంపికైన విద్యార్థిని బీకాం కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## నులి పురుగుల నివారణతో

# చిన్నారుల అనారోగ్యానికి అడ్డుకట్ట వేద్దాం

- నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్ర సురక్షిత మార్గం
- చిన్నారులు, కిశోర బాలలు అల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా తీసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ, ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ ఫైల్)**



చిన్నారులు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపాలకు కారణమైన నులి పురుగుల నివారించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అల్బెండజోల్ మాత్ర ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా వినియోగించేలా పూర్తి పర్యవేక్షణ చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య, విద్యాశాఖల ఆధ్వర్యంలో స్థానిక సివిఆర్ హైస్కూల్లో నిర్వహించిన నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్ని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. చిన్నారుల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ దెబ్బతీసే నులి పురుగులను నివారించేందుకు అల్బెండజోల్ మాత్ర సురక్షితమైన మార్గం అన్నారు. విద్యార్థుల విద్య మానసిక వికాసంపై ప్రతికూల ప్రభావం చూపే నులి పురుగులను కేవలం ఒకే అల్బెండజోల్ మాత్రతో నివారించ వచ్చనన్నారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించి అల్బెండజోల్ మాత్రను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అల్బెండజోల్ మాత్రను చిన్నారులు తప్పనిసరిగా వినియోగించడం ద్వారా పోషకాల లోపం, అలసట, బలహీనత వంటి సమస్యలను నివారించవచ్చున్నారు. ఒక ఏడాది నిండిన పిల్లల నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి చిన్నారి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలు చిన్నారులు వినియోగించేలా ఉపాధ్యయులు బోదనేతర సిబ్బంది తల్లిదండ్రులు పూర్తి పర్యవేక్షణ చేయవలసి ఉందన్నారు. వివిధ కారణాల వల్ల మాత్ర తీసుకోని చిన్నారుల కొరకు ఈ నెల 24వ తేదీన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మాత్రలను పంపిణీ చేసేందకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దినచర్యలలో పరిశుభ్రమైన నీటిని తాగడం, ఎప్పటికప్పుడు చేతులను శుభ్రపరచుకోవడం వంటి ఆరోగ్య సూత్రాలను పాటించి నులిపురుగుల ఉత్పత్తిని నివారించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎం సుహాసిని అల్బెండజోల్ మాత్రల ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరిస్తూ ఏడాదికి రెండుసార్లు పిల్లలు, కిశోర బాలలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పీహెచ్సీలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యాసంస్థలలో నులి పురుగుల నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర విద్యా సంస్థలలో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు తల్లిదండ్రులపై ఉందని డిఎం ఓ హెచ్ ఓ సుహాసిని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారిణీ ఎల్. చంద్రకళ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో 916 ప్రభుత్వ పాఠశాలలు 508 ప్రైవేటు పాఠశాలలు 29 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 94 ప్రైవేటు జూనియర్ కళాశాలలు 15 ప్రైవేట్ సాంకేతిక విద్యా సంస్థలు 32 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు 12 ఇంజనీరింగ్ కళాశాలలు 1475 అంగన్వాడీ కేంద్రాలు ఇతర విద్యా సంస్థలతో కలిపి 3,125 విద్యా సంస్థల ద్వారా 5 లక్షల 6 వేల 200 మంది చిన్నారులకు అల్పెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు చంద్రకళ తెలిపారు. కార్యక్రమంలో సీనియార్ మెడికల్ ఆఫీసర్ ఎస్ ఎస్. ఎ. యు డా. ఎం ఉషారాణి, జిల్లా విద్యా శాఖ అధికారిణి ఎల్. చంద్రకళ, సివిఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ ఐ. సుబ్రహ్మణ్యం, ఆర్బీఎస్కె ప్రోగ్రామ్ అధికారి డా. మాధవి, లబ్బీపేట యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డా. భార్గవి, ప్రోగ్రాం కన్సెల్టెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవాలు



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): అయ్యప్పపురంలో వేంచేసి ఉన్న ప్రధాన అయ్యప్ప దేవాలయం వార్షికోత్సవ ఆధ్యాత్మిక వేడుకలు మార్చి 4వ తేదీ వరకు విశేష కార్యక్రమాలతో నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థ స్థాపకులు దుర్భ హరిబాబు గురుస్వామి పేర్కొన్నారు. స్థానిక బాలాజీ రావు పేట, కటెవరం శివారు అయ్యప్ప పురంలో వేంచేసియున్న, ప్రధాన అయ్యప్ప దేవాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ ఆలయ వ్యవస్థాపకులు దుర్భ హరిబాబు గురుస్వామి మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా ప్రారంభమైన సామూహిక కుంకుమార్చన పూజలు మార్చి ఒకటవ తేదీవకు ఉంటాయన్నారు. 2వ తేదీన విశేషంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి, వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణం, దుర్గమ్మ తల్లి తిరునాళ్ళ సందర్భంగా పసుపు గౌరీ దర్శనం, పాల కావిళ్ళు పొంగళ్ళ నివేదన,పలు సాంస్కృతిక కార్యక్రమాలతో, దుర్గమ్మ తిరునాళ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు రెండు పూటల అన్న సంతర్పణ, రాత్రి పౌరాణిక పద్య నాటకం సత్య హరిచంద్ర, జూనియర్ డివి సుబ్బారావు ఆధ్వర్యంలో పూర్తి నాటకం ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మార్చి 4 న రథోత్సవం విశేషంగా నిర్వహించ నున్నట్లు వివరిఉచారు. ఈ సమావేశంలో దుర్భా నరశింహ, చెక్కా సాంబయ్య, డాక్టర్ సాంబయ్య, మహిళా విభాగం కన్వీనర్ నాగలక్ష్మి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన శివరాత్రి మహోత్సవాలు



బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్): జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో ఈనెల 14 ప్రారంభమైన శివరాత్రి మహోత్సవాలు బుధవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఊరేగింపు లో వసంతోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలు భక్తులు ఆ వసంతాన్ని తీసుకొని తమ షాపుల్లో తలపై చల్లుకున్నారు. మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న మఠాధిపతులు శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు .

**భగవంతుని సేవలో భక్తులు ... భక్తుల సేవలో పోలీసులు**

డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సై శివప్రసాద్ ,పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు భక్తులకు అందుబాటులో ఉండి సేవలు నిర్వహించారు.

## పని భారం తగ్గించండి



- గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ మస్తాన్ డిమాండ్

బ్రహ్మంగారిమఠం ( జర్నలిస్ట్ ఫైల్):గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల మరణాలపై హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తితో విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలి, ఇటీవల ఒత్తిడి తట్టుకోలేక సచివాలయంలోనే ఉరి వేసుకొని ఉద్యోగులు మరణిస్తున్నారని ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని అన్నారు ఈ మరణాలకు నిరసనగా బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి దగ్గర శాంతి ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ మస్తాన్ కో కన్వీనర్ జిల్లా కోకన్వీనర్ కె.వి నాగార్జున జేఏసీ మండల ప్రెసిడెంట్ సి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సర్వేల భారంతో అధికారుల ఒత్తిడి వల్ల ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది బాధాకరమైన విషయం అని అన్నారు ఒకేసారి సర్వేలను నిర్వహించమని ఒత్తిడి చేయడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు కుటుంబ సర్వేల ప్రజల సహకారం కూడా పూర్తిగా అవసరమని అందులోనూ సర్వర్ కూడా సరిగా పనిచేయడం లేదని ఇదే సమయంలో అక్షరాంధ్ర అని 14 శాఖలకు కేటాయించవలసిన బిఎల్ఓ డ్యూటీలను కేవలం సచివాలయ ఉద్యోగులకు మాత్రమే కేటాయించడం ఎంతవరకు కరెక్ట్ అని ఆవేదన వ్యక్తం చేశారు, సచివాలయాల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది లేరని ఇతర జాబులు వచ్చి కొంతమంది సెలవులో మరి కొంతమంది సిబ్బంది వెళ్లారని అదేవిధంగా గ్రామ వార్డు సచివాలయ శాఖ మండల కార్యాలలోకి కొంతమంది ఉద్యోగులను డిప్యూటేషన్ మీద పంపారని ఈ పని భారం అంతా ఇతర ఉద్యోగుల మీద పడుతోందని అన్నారు ఇటీవల అన్నమయ్య జిల్లాలో సచివాలయంలో ఉరి వేసుకున్న కార్యదర్శికి 800 మందికి పైగా మ్యాపింగ్ చేయడం వంటి పని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవి చేశారు ఒక శాఖ అధికారులు కాకుండా అనేకమంది అధికారులు ఒత్తిడికి గురిచేయడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలల వ్యవదిలో 50 మంది మరణించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఒత్తిడికి గురి చేసే అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని మనవి చేశారు ఈ కార్యక్రమంలో రవి శంకర్ చంద్ర యాదవ్ అశోక్ కుమార్ శ్రీజా రాణి నాగలక్ష్మి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వార్డు కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ రహదారి సమీపంలోని ఎన్ ఎస్ పీ కెనాల్స్ క్వార్టర్స్ లోని 83,84 స్వర్ణ వార్డు కార్యాలయంను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. స్వర్ణ వార్డులో రికార్డులు పరిశీలించి, వార్డు పరిధిలో జరుగుతున్న యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందించాలని అన్నారు. కార్యాలయం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, తహశీల్దారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాలో కేసుల విచారణ వేగవంతం చేయాలి

- 60/90 రోజుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలి: జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



గుంటూరు( జర్నలిస్ట్ ఫైల్): గుంటూరు జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేసి, చట్టపరమైన గడువులోపు (60/90 రోజుల్లో) చార్జ్‌షీట్లు న్యాయస్థానంలో దాఖలు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. దర్యాప్తుల్లో ఎటువంటి ఆలస్యం జరగకుండా సంబంధిత ఎస్డీపీఓలు, డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు విచారణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

60, 90 రోజుల విచారణలో ఉన్న కేసులను ఎస్డీపీఓలు, డీఎస్పీలు సమగ్రంగా పర్యవేక్షించాలని, గుర్తుతెలియని నేరస్థుల కేసులను తగ్గించేందుకు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. 60, 90 రోజులు దాటిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, గడువు సమీపిస్తున్న కేసులపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని తెలిపారు.

సాక్ష్యాధారాల సేకరణను వేగవంతం చేయాలని, ఫోరెన్సిక్ నివేదికలు మరియు మెడికల్ రిపోర్టులు సమయానికి పొందాలని సూచించారు. పాత కేసులు సహా అన్ని నమోదైన కేసుల్లో ఈ-సాక్ష్య గుర్తింపు సంఖ్యలు సృష్టించాలని తెలిపారు.

ఆస్తి నేరాల నివారణకు ముఖ్య కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దాతలు, దుకాణ యజమానులు, ప్రముఖులను ప్రోత్సహించి మారుమూల ప్రాంతాల్లో కూడా సీసీటీవీలు ఏర్పాటు చేయించాలని చెప్పారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, స్థానిక స్వచ్ఛంద సేవకులు మరియు సామాజిక కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.

నేర ప్రభావిత ప్రాంతాల్లో రాత్రి బీట్లు మరింత బలోపేతం చేయాలని, రాబోయే లోక్ అదాలత్ కేసులపై దృష్టి సారించి ఎక్కువ గుర్తుతెలియని కేసులను పరిష్కరించాలని, అన్ని రౌడీషీటర్లపై బౌండ్ ఓవర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

చట్టంలో నిర్దేశించిన గడువులోపు చార్జ్‌షీట్లు దాఖలు చేయడం వల్ల నిందితులకు బెయిల్ లభించే అవకాశాలు తగ్గుతాయని, బాధితులకు వేగవంతమైన న్యాయం అందుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్ఎస్ఎస్ శాఖపై దాడి దుర్మార్గం

- గుంటూరు జిల్లా బీజేపీ





గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖపై కమ్యూనిస్టులు దాడికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అని గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం సాయం శాఖ జరుగుతున్న సమయంలో స్వయం సేవకులపై అకస్మాత్తుగా దాడి జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఇటువంటి ధోరణుల కారణంగానే కమ్యూనిస్టు పార్టీలు రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ ఉనికిని కోల్పోయే స్థితికి చేరుకున్నాయని విమర్శించారు. ప్రజల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఘటనలో దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఒక జాతీయవాద సంస్థ అని, అటువంటి సంస్థ సభ్యులపై దాడి చేయ దం కమ్యూనిస్టుల అరాచక ధోరణికి పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. ఇలాంటి రెచ్చగొట్టే చర్యలు కొనసాగితే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు.

## నిలిచిపోయిన టిడ్కో గృహాల నిర్మాణం త్వరిత గతిన చేపడతాం

- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): నిర్మాణం నిలిచిపోయిన టిడ్కో గృహాలను, కూటమి ప్రభుత్వం త్వరిత గతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్న లక్ష్యంతో ఉందని అందుకు అనుగుణంగా త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ తెనాలి పర్యటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తెనాలిలో విస్తృతంగా పర్యటించారు. తెనాలి పురపాలక సంఘ పరిదిలోని పూలె కాలనీలోగల,మురుగునీటి శుద్ధి ప్లాంటును పరిశీలించారు. మురుగునీటిని శుద్ధి చేసే విధానాన్ని, మున్సిపల్ కమీషనర్ జె. రామ అప్పల నాయుడు, ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. అనంతరం పూలె కాలనీ సమీపంలో, నిర్మాణం నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను పరిశీలించారు.

అదేవిధంగా బుర్రిపాలెం రోడ్ లోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. సిరిపురం వద్దగల అర్బన్ హౌసింగ్ లేఔట్ ను, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంను, నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మున్సిపల్ ప్రాంతంలో ఉన్న ఎస్.టి.పి లో 10 ఎం.ఎల్.డి నీటిని శుద్ధి చేయడం జరుగుతోందని, మున్సిపాలిటీ పరిధిలో 17 ఎం.ఎల్.డి మురుగు నీరు శుద్ధి చేయాల్సి ఉందన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ పరిశీలించడం జరిగిందని చెప్పారు. టిడ్కో గృహాలను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. వాటి నిర్మాణ నాణ్యతను పరిశీలించామని అన్నారు. బుర్రిపాలెం లో అర్బన్ హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించడం జరిగిందని చెప్పారు. 2,880 గృహాలు నిర్మించాల్సింది ఉందని, వాటిని త్వరగా పూర్తి చేయుటకు లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు చెప్పారు. నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అభ్యర్థులతో మాట్లాడుతూ చక్కటి నైపుణ్యం సంపాదించాలని, తద్వారా మెరుగైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని చెప్పారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పలనాయుడు, ప్రజా ఆరోగ్య శాఖ ఇంజనీర్లు మురుగునీటి శుద్ధి ప్లాంట్ ను వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ వివరాలను తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అర్బన్ లేఔట్ లో లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణాలు వివరించారు. అదనపు సహాయంగా అందించిన అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి కుమారి తహసిల్దార్ కెవి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బంది లేకుండా చూడాలి

- మసీదుల వద్ద పక్కా ఏర్పాట్లు చేయాలి



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా గుంటూరు నగరంలోని మసీదుల వద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో రంజాన్ పండుగ సందర్భంగా మసీదుల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని మసీదులు, ఈద్గాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, రంజాన్ నెలలో వ్యర్థాల సేకరణ కోసం అదనపు సిబ్బందిని కేటాయించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని సూచించారు. మురుగు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, యాంటీ లార్వా ఆపరేషన్లను ముమ్మరం చేయాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగరంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే హలీం సెంటర్లకు తాత్కాలిక ట్రేడ్ లైసెన్సులు జారీ చేయాలని, అదే సమయంలో ఆహార నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని ఎస్ఎస్ లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయా సెంటర్లలో వచ్చే వ్యర్థాలను కమర్షియల్ ఏజన్సీల ద్వారానే సేకరణ జరగాలన్నారు. మసీదులకు వెళ్లే ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు వెలిగేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులు ఉంటే తక్షణమే పూర్తి చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, బయాలజిస్ట్ శేషయ్య, ఈఈ విష్ణు, ఎస్ఎస్ లు రాజేష్, ఐజాక్, సాంబయ్య పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

- గ్రంథాలయాలకు భవనాల ఏర్పాటు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ వెల్లడి



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ గా భీమనేని వందనా దేవి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వందనా దేవి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ లు, ఇతర దాతల సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గ్రంథాలయాలకు మంచి భవనాలు ఏర్పాటు చేయడం, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చి ఎక్కువ మంది ముఖ్యంగా పేద వర్గాలు, గ్రంథాలయ సేవలు వినియోగించుకుంటున్నారికి ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రంథాలయాలలో ఇంటర్నెట్ వంటి సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు యోచిస్తున్నామని అన్నారు.

గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో రూ. 56.90 కోట్ల బడ్జెట్ అంచనాలతో ప్రతిపాదనలను ఆమోదించింది. చుండూరు శాఖా గ్రంథాలయంకు రూ. 6.50 లక్షలు, గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ. 60 లక్షలు, తెనాలి గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంకు రూ. 23.50 లక్షలు, నిడుబ్రోలు శాఖా గ్రంథాలయంకు రూ. 10.50 లక్షలు, వట్టిచెరుకూరు శాఖా గ్రంథాలయంకు రూ. 12 లక్షలు, తాడికొండ శాఖా గ్రంథాలయంకు రూ. 26 లక్షలు, చిలకలూరిపేట శాఖా గ్రంథాలయంకు రూ. 13.93 లక్షలు, నరసరావుపేట శాఖా గ్రంథాలయంకు రూ. 13.60 లక్షలు, సత్తెనపల్లి శాఖా గ్రంథాలయంకు రూ. 6.10 లక్షలు, ఈపూరు శాఖా గ్రంథాలయంకు రూ. 12.50 లక్షలు, గురజాల శాఖా గ్రంథాలయంకు రూ. 18.50 లక్షలు, మాచర్ల శాఖా గ్రంథాలయంకు రూ. 17.30 లక్షలు, అమరావతి శాఖా గ్రంథాలయంకు రూ. 19 లక్షలుతో ఆధునీకరించుటకు తయారు చేసిన అంచనాలను ఆమోదించింది. వివిధ గ్రంథాలయాల పరిధిలో ఉన్న వాణిజ్య సముదాయాలను అద్దెలకు టెండర్ల ప్రాతిపదికన ఇచ్చుటకు ఆమోదించింది.

ఇతర పరిపాలన, నిర్వహణ పరమైన అంశాలకు సంబంధించిన ప్రతిపాదన అంశాలను కూడా ఆమోదించింది.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఎజెండా వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా, వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు కె. ఆంజనేయులు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ కృష్ణారావు



వినుకొండ ( జర్నలిస్ట్ ఫైల్ ): ఈ నెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వినుకొండ పట్టణంలో ఉండనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణ, హెలిప్యాడ్ వద్ద, సభా ప్రాంగణాన్ని, ప్రభుత్వవైద్యశాలలను, పలు ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎస్పీతో పాటు ఆర్డీవో మధులత, పట్టణ సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 120 గ్రాముల గంజాయి స్వాధీనం - నిందితుడు పరారీ



గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్):లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐపీడీ కాలనీలో బుధవారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌బీ సీఐ ఇచ్చిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సీఐ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్, సీఐ సెల్ సిబ్బంది, లాలాపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఐపీడీ కాలనీలో నివసిస్తున్న అక్కల వీర్లంకమ్మ ఇంట్లో గంజాయి విక్రయం జరుగుతోందని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లిన పోలీసులు ఇంటిని తనిఖీ చేశారు. బెడ్‌రూమ్‌లో దాచిన 120 గ్రాముల గంజాయి ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు విచారించగా, ఈ గంజాయిని తన మేనల్లుడు గుండి సాంబిరెడ్డి తెచ్చినట్లు ఆమె తెలిపింది. అతడు తండ్రి నాగిరెడ్డితో కలిసి ఐపీడీ కాలనీ ఏడవ లైన్లో నివసిస్తూ తాపీ పని చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడి, డబ్బుల కోసం అరకు ప్రాంతం నుంచి గంజాయిని తెప్పించి చిన్న పొట్లాలుగా చేసి, పరిచయస్తులకు, విద్యార్థులకు విక్రయిస్తున్నాడని పేర్కొంది. పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టగా, పోలీసుల రాక సమాచారం అందుకున్న అతడు కాలనీ నుంచి పరారైనట్లు తెలిసింది. గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో ఎన్నారై విద్యార్థిని రాయపూడి నందిత సరోజ టౌన్ ఫస్ట్



- రాయపూడి నందిత సరోజ 99.41 పర్సెంటేజ్
- సి ఇ ఒ సిహెచ్. ఉమామహేశ్వరరావు

తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): జెఇఇమెయిన్స్ లొ ఎన్నారై విద్యార్థులు 13మంది, 90శాతం పైగా పర్సెంటేజ్ సాధించగా,రాయపూడి నందిత సరోజ 99.41 పర్సంటేజ్ తొ తెనాలిలో ప్రధమంగా నిలవడం, 90శాతం పైబడిన ఫలితాల ప్రభంజనం మరో సారి రుజువైందని ఎన్నారై విద్యాసంస్ధల సి ఇఒ సిహెచ్. ఉమామహేశ్వరరావు విజేతలకు అభినందన సత్కారం అందజేస్తు హర్షం వెలిబుచ్చారు.

స్థానిక రెల్వేస్టేషన్ రోడ్ లోని ఎన్నారై జూనియర్ కళాశాలలొ బుధవారం జెఇఇ మెయిన్స్ ఫస్ట్ ఫేజ్ విజేతల అభినందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నారై విద్యాసంస్ధల సి ఇఒ, సెహెచ్ ఉమామహేశ్వర్రావు మీడియాతొ మాట్లాడుతు, ఈసంవత్సం జనవరి 22నుండి 28వరకు ఎన్ టి డి,నిర్వహించిన జెఇఇ మెయిన్స్ మొదటి ఫేజ్ ఫలితాల్లొ ఎన్నారై విద్యార్థులు తొంబై శాతం పైబడిన ఆనవాయితీ పర్సంటేజ్ 13మంది విద్యార్థులు సాధించడం సంస్ధకు గర్వకారణం అన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఎన్నారై సంస్ధ మొదటి నుండి ప్రణాళికా బద్ధమైన ప్రొగ్రామ్స్ తయారు చేసుకుని అమలు చేయడం,విద్యార్థులు లక్ష్యం సాధించాలన్న పట్టుదల పెంచే కార్యాచరణ అమలు చేయడం,అద్యాపకులు విద్యార్ధుల నిర్విరామ శ్రమకు, విద్యార్ధుల ద్వారా సంస్ధకు లభిస్తున్న గొప్ప గౌరవమన్నారు. తెనాలిలో ఇతర కళాశాలలకు ధీటుగా, జెఇఇ మెయిన్స్ లొ, ప్రతి సంవత్సరం 90శాతం పైబడిన పర్సెంటేజ్ ఎన్నారై సాధిస్తుందని,అన్నారు. సంస్ధనుండి 38మంది విద్యార్ధులు జెఇఇ అడ్వాన్ చదివేందుకు అర్హత సాధించారని విజేతలకు, వారి పేరెంట్స్ కు అభినందనలు తెలిపారు. అత్యధిక పర్సెంటేజ్ సాధించిన రాయపూడి నందిత సరోజ, నరేంద్ర నాయుడు మీడియాతొ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎన్నారై సంస్ధ ద్వారా తమ విద్యా వికాస ఉన్నతికి లభిస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. అనంతరం జెఇఇ మెయిన్స్ విజేతలను పేరెంట్స్ సమక్షంలొ, విద్యాసంస్ధల సి ఇఒ సిహెచ్. ఉమామహేశ్వరరావు సత్కరించారు. అనంతరం ఎన్నారై విద్యాసంస్ధల ఆద్వర్యంలొ జెఇఇ మెయిన్స్ విజయోత్సవ ప్రదర్శన పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమం లొ జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ కె. కృష్ణారెడ్డి, ఎస్. శివన్నారాయణ, పి. కిషోర్ బాబు, కె. సురేష్ బాబు, ఎన్నారై డిగ్రీకళాశాల ప్రిన్స్ పాల్ లాజరు బాబు, స్కూల్ డీన్ వి. కిషోర్, అద్యాపకులు,అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## చిన్న పత్రికల అక్రిడిటేషన్ సమస్యలపై ప్రభుత్వ సానుకూల స్పందన



- ఎన్.ఏ.ఆర్.ఏ వినతిని స్వీకరించిన సమాచార శాఖ డైరెక్టర్
- జిల్లాల స్థాయి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రవ్యాప్తంగా చిన్న సర్క్యులేషన్ పత్రికలు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని సమాచార ఉ ప్రజా సంబంధాల శాఖ డైరెక్టర్ ఎస్. విశ్వనాథన్ తెలిపారు. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజయవాడలో ఆయనను కలిసి సమగ్ర వినతిపత్రం సమర్పించారు. డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో పాల్గొన్న ఎడిటర్లు, ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త ఎంపానెల్‌మెంట్ నిబంధనల వల్ల చిన్న పత్రికలు తీవ్రంగా నష్టపోతున్నాయని వివరించారు.

ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రధాన కేంద్ర అక్రిడిటేషన్ పొందిన అనేక పత్రికలు కొత్త విధానంతో అర్హత కోల్పోతున్నాయని, జిల్లాల వారీగా అమలవుతున్న ప్రమాణాల్లో తేడాలు ఉన్నాయని తెలిపారు. చిన్న పత్రికలకు ఎక్కువ నెలల హాజరు కోరడం, హాజరు నమోదు వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం, ఒకే ఆధారాన్ని అన్ని జిల్లాల్లో అంగీకరించకపోవడం వల్ల అన్యాయం జరుగుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని చేరవేసే చిన్న పత్రికల భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

దీనికి స్పందించిన డైరెక్టర్ సమస్యలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే నిబంధనలపై పునఃపరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల స్థాయి సమస్యలపై కలెక్టర్ల ద్వారా పరిష్కారం చూపుతామని, అవసరమైతే ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటామని తెలిపారు. సమావేశం అనంతరం ప్రతినిధులు ప్రభుత్వం చూపిన సానుకూల స్పందన చిన్న పత్రికలకు న్యాయం జరిగే దిశగా ముందడుగుగా అభివర్ణించారు.

## ఆర్ఎస్ఎస్‌పై దాడి... కమ్యూనిస్టుల రాజకీయ కుట్ర



- బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కిలారు దిలీప్

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్): ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖపై కమ్యూనిస్టు రౌడీ మూకలు జరిపిన దాడి ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించే తీవ్ర ఘటనగా బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కిలారు దిలీప్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల వేళ, ఆర్ఎస్ఎస్ సాయంశాఖ కార్యక్రమం జరుగుతుండగానే దాడి చేయడం వెనుక సామాజిక విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఈ దాడి రాష్ట్రంలో శాంతిభద్రతలకు తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు.

ప్రజల మద్దతు కోల్పోయి నిర్వీర్యమైన కమ్యూనిస్టు పార్టీలు తమ ఉనికిని చాటుకునేందుకే ఇలాంటి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని దిలీప్ విమర్శించారు. ప్రజాక్షేత్రంలో నిలబడే ధైర్యం లేని వారు "మేమింకా ఉన్నాం" అని చెప్పుకునేందుకే ఈ విధమైన రెచ్చగొట్టే దాడులకు దిగుతూ సామాజిక శాంతిని భగ్నం చేస్తున్నారని అన్నారు. ఈ విధమైన చర్యలు ప్రజల భద్రతకే సవాలుగా మారాయని పేర్కొంటూ, బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రతి కాలేజీలో 'మన్ కీ బాత్' క్విజ్



- విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీతే లక్ష్యం - బీజేపీ ఎస్సీ మోర్చా

**హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్):** బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీలో 'మన్ కీ బాత్' క్విజ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ ప్రకటించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ఆలోచనా శక్తి, నైపుణ్యాలు, టెక్నాలజీపై అవగాహనను గుర్తించి ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమంలో "మనసులో మాట" వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను బీజేపీ జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్, సంయుక్త జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ కలిసి విడుదల చేశారు.

ఈ సందర్భంగా పనతల సురేష్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి ప్రతి నెల చివరి ఆదివారం ప్రసారం చేసే మన్ కీ బాత్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలలో విశేష ఆదరణ పొందుతోందన్నారు. ఈ నెల 22న బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు లాల్ సింగ్ ఆర్యా విజయవాడలో ఈ క్విజ్‌ను లాంఛనంగా ప్రారంభిస్తారని చెప్పారు.

మొదటి దశలో ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల్లో క్విజ్ నిర్వహించి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాలేజీలకు విస్తరించనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేసి, ఎంపికైన విద్యార్థులను దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలకు తీసుకెళ్లి అక్కడి విద్యార్థులతో ఆలోచన విధానాల పరస్పర మార్పిడి కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

అదేవిధంగా ఎంపికైన విద్యార్థులకు పార్లమెంట్ సందర్శన అవకాశం కల్పించి, దేశ భవిష్యత్తుకు అవసరమైన టెక్నాలజీ, విధానాలు, నిబంధనలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా "భిన్నత్వంలో ఏకత్వం" భావనకు బలమైన పునాది పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఈ క్విజ్‌లో పాల్గొని తన ఆలోచనలను వ్యక్తపరచాలని పిలుపునిస్తూ, ఈ కార్యక్రమం వికసిత భారత్ లక్ష్య సాధనకు తోడ్పడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

- సచివాలయంలో పర్యాటక శాఖ మార్కెటింగ్ కమిటీ భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- 30 అంశాలతో కూడిన అజెండాపై సుదీర్ఘ చర్చ
- రాబోయే ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో మరింత ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 30 అంశాలతో కూడిన అజెండాపై మార్కెటింగ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖకు కల్పించాల్సిన ప్రచారం, మార్కెటింగ్, ఈవెంట్స్, ఉత్సవాలు, అడ్వర్ టైజ్ మెంట్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక ఉత్సవాలపై విశ్లేషించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, విశాఖ ఉత్సవ్, అరకు, అనకాపల్లి, గండికోట, ఫ్లెమింగో ఫెస్టివల్, పిఠాపురం సంక్రాంతి సంబరాలు, కొండవీడు ఫెస్టివల్, ఎస్ యానాం బీచ్ ఫెస్టివల్, కంగుండి బౌల్డరింగ్ ఫెస్టివల్, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపుపై మంత్రి దుర్గేష్ సమీక్షించారు. ఉత్సవాల నిర్వహణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్, వీడియోలను వైరల్ చేయాలని ఆదేశించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. సంబంధిత ఉత్సవాలకు కల్పించే ప్రచార ప్రణాళిక, టూరిజం బ్రోచర్స్, కాఫీ టేబుల్ బుక్స్, అందుకు అయ్యే ఖర్చులను అధికారులకు మంత్రి దుర్గేష్ కు వివరించారు.

2026 మార్చిలో జర్మనీలో జరిగే 'ఐటీబీ బెర్లిన్' సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటిచెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. గత ఏడాది బెర్లిన్ సదస్సులో లభించిన అద్భుత స్పందనను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే ప్రధాన కార్యక్రమాలపై కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా చూడటంతో పాటు, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఏ ఉత్సవం జరిగినా ముందస్తుగా'కర్టెన్ రైజర్స్'ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇటీవల జరిగిన ఉత్సవాలను బాగా నిర్వహించినందుకు ఏపీటీఏ అధికారులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో ఉ ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్, ఆర్థిక శాఖ ఎస్ వో లక్ష్మీ, ఏపీటీఏ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ అధికారిణి పద్మారాణి, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యానికి ఏఐ ఆధారిత పైలట్ ప్రాజెక్ట్

- గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో మహిళల ఆరోగ్య సంరక్షణను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో గ్రామస్థాయి నుండి వైద్య నిపుణుల స్థాయి వరకు కృత్రిమ మేధస్సు (ఏఐ)ను అనుసంధానం చేసే పైలట్ ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్ ఫిబ్రవరి 14 నుంచి మార్చి 27 వరకు అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను పెరివింకిల్ సొల్యూషన్స్ సంస్థ సహకారంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల పరిధిలోని నాట్కో క్యాన్సర్ సెంటర్లో ప్రారంభించారు. గైనకాలజి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సూపరింటెండెంట్ డా. ఎస్.ఎస్.వి. రమణ ప్రారంభించారు.

గ్రామ స్థాయి మహిళల నుంచి సేకరించిన స్క్రీనింగ్ డేటాను ఏఐ సాయంతో విశ్లేషించి, వేగంగా వైద్య నిపుణుల వరకు చేరేలా వ్యవస్థను రూపొందించామని అధికారులు తెలిపారు. దీని ద్వారా తొలిదశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తించి చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాట్కో ట్రస్ట్ సమన్వయకర్త యడ్లపాటి అశోక్ కుమార్, ఆర్ఎంఓ డా. సునీత, గ్రేడ్--2 నర్సింగ్ సూపరింటెండెంట్ విజయకుమారి, గైనకాలజి వైద్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆరోగ్య పరీక్షలను మరింత విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : బీజేపీ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతోందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి ప్రాంత అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాల సహకరిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో "డబుల్ ఇంజిన్" ప్రభుత్వం పనిచేస్తోందని, ఇది పేదల ప్రభుత్వమని బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు వ్యాఖ్యానించారు.

గుంటూరులో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 14న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముఖ్యాంశాలను వివరించారు. రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ. 3,32,205 కోట్లుగా ఉందని తెలిపారు.

ఈ బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగానికి రూ. 53,752 కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తుకు రూ. 13,722 కోట్లు, "తల్లికి వందనం" పథకానికి రూ. 9,668 కోట్లు, స్కూల్ ఎడ్యుకేషన్‌కు రూ. 32,308 కోట్లు, మెడికల్ అండ్ హెల్త్‌కు రూ. 19,306 కోట్లు, గ్రామీణాభివృద్ధి-పంచాయతీరాజ్‌కు రూ. 22,941 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అలాగే రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 30,000 కోట్లు కేటాయించామని వివరించారు.

2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో దోపిడీ పాలన సాగిందని ఆరోపిస్తూ, అప్పటి పాలనలో రహదారులు, కాలువలు, రైతు వసతులు, పశువులకు నీటి సౌకర్యాలు కూడా క్షీణించాయని విమర్శించారు. ప్రజలకు మేలు చేసే కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

గతంలో బడ్జెట్ రూపకల్పన దోపిడీ దిశగా సాగిందని, ప్రస్తుతం మాత్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మరియు నిపుణుల సమక్షంలో పారదర్శకంగా బడ్జెట్ రూపొందుతోందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా మీడియా సమావేశాలు నిర్వహించి బడ్జెట్ వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నామని చెప్పారు.

ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా ఉందన్నారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, పేదలు--మధ్యతరగతి వర్గాల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేలా బడ్జెట్ రూపొందించారని చెప్పారు. రాయలసీమ అభివృద్ధికి భారీ నిధులు కేటాయించడం ద్వారా ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు, మహిళలకు "తల్లికి వందనం" వంటి సంక్షేమ పథకాలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రణాళికలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంతేటి బ్రహ్మయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుమార్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పావని, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సీనియర్ నాయకుడు పాలపాటి రవికుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణతో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆయుష్ సేవల దిశగా చట్ట సవరణ

- ప్రజల్లో విశ్వాసం, సేవల నాణ్యత పెంచే ప్రతిపాదనకు అసెంబ్లీ ఆమోదం
- ఆయుష్ క్లినిక్‌లు, ఆసుపత్రుల నిర్వహణపై పర్యవేక్షణ
- పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో సవరణలు సూచించిన మంత్రి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆయుష్ సేవల విస్తృతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఈ సేవల నాణ్యతను పెంచుతూ ప్రజల్లో మరింత విశ్వాసాన్ని కలిగించేందుకు అవసరమైన చట్ట సవరణ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారంనాడు శ్రీకారం చుట్టింది. ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తున్న ఆయుష్ క్లినిక్‌లు, ఆసుపత్రులు తగు ప్రమాణాలతో కూడిన సేవల్ని అందించేందుకు శాసన సభలో వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదించిన చట్ట సవరణ బిల్లును శాసన సభ ఆమోదించింది.

**చట్ట సవరణ లక్ష్యాలు :** రాష్ట్రంలో ప్రస్తుతం అల్లోపతి వైద్యం అందిస్తున్న ఆసుపత్రులపైనే ప్రభుత్వ నియంత్రణకు అవకాశముంది. ఆయుస్ క్లినిక్‌లు, ఆసుపత్రులు నియంత్రణ పరిధిలో లేవు. దరిమిలా ఆయుష్ సేవల్ని అందిస్తామంటూ పెద్ద ఎత్తున క్లినిక్‌లు, ఆసుపత్రులు ఏర్పాటవుతున్నాయి. ఇవి తగు ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమలులో ఉన్న "ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్, 2002 చట్టానికి" సవరణను మంత్రి ప్రతిపాదించారు. ఈ చట్టం ప్రకారం ప్రస్తుతం కేవలం అల్లోపతిక్ ఆసుపత్రుల నిర్వహణను మాత్రమే అజమాయిషీ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికుంది. ఆయుష్ ఆసుపత్రుల నిర్వహణలో కూడా తగు ప్రమాణాలు అనుసరించే లక్ష్యంతో ఈ చట్టం పరిధిలోకి ఆయుష్ ఆసుపత్రుల్ని చేర్చాల్సిన అవసరముందని మంత్రి సభకు తెలిపారు.

ఆయుష్ సేవలకు సంబంధించిన 1956 చట్టం ప్రకారం అర్హులైనవారు మాత్రమే ఆయుష్ సేవల్ని అందించేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆసుపత్రులకు సంబంధించి అటువంటి నియమ నిబంధనలు లేనందున అనర్హులైన వారు ఆయుష్ సేవల పేరుతో క్లినిక్‌లు, ఆసుపత్రులను పెద్ద ఎత్తున నిర్వహించడం ఆందోళనకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 2002 చట్టాన్ని సవరించి ఆయుష్ ఆసుపత్రులు కూడా తగు ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించే దిశగా ముందడుగు వేసింది.

ఈ చట్ట సవరణ బిల్లును ఉభయ సభలూ ఆమోదించిన తర్వాత నిర్వహణ నియంత్రణకు సంబంధించిన బోర్డులు మరియు అపిలేట్ బోర్డుల్లో ఆయుష్ వైద్యులకు తగు ప్రాతినిధ్యం కల్పిస్తారు. చట్ట సవరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయుష్ సేవల నిర్వహణ ప్రమాణాలు పెరుగుతాయని, పారదర్శకత వస్తుందని, నిర్ణీత అర్హతలతో సేవలందించే వారికి తగు రక్షణ లభిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## దేశభక్తులపై దాడి సహించం!



- ఆర్ఎస్ఎస్‌పై దాడి ఘటనలో దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కార్యకర్తలపై జరిగిన దాడి సామాజిక సామరస్యతను భగ్నం చేసే ఘటనగా బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. శాంతియుతంగా కొనసాగుతున్న ఆర్ఎస్ఎస్ కార్యక్రమంపై అకస్మాత్తుగా దాడి చేయడం వెనుక ఉద్దేశపూర్వక కుట్ర ఉందని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలకు ప్రజల మద్దతు క్షీణిస్తున్న నేపథ్యంలో, తమ ఉనికిని చాటుకునేందుకే ఇలాంటి హింసాత్మక మార్గాలను అవలంబిస్తున్నారని జయప్రకాష్ నారాయణ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో బలప్రయోగానికి స్థానం లేదని, రాజకీయ పోరాటాలు ప్రజాక్షేత్రంలోనే జరగాలని హితవు పలికారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడం మరింత విచారకరమని పేర్కొంటూ, ఇలాంటి చర్యలు కొనసాగితే తగిన ప్రతిస్పందన తప్పదని హెచ్చరించారు.

## డ్రాఫ్ట్ పెన్షన్ నిబంధనలపై ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సూచనలు



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన డ్రాఫ్ట్ ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్-2026పై గుర్తింపు పొందిన సేవా సంఘాల నుంచి సూచనలు కోరిన నేపథ్యంలో, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రభుత్వం కు సమగ్రంగా పరిశీలించిన నిర్మాణాత్మక సూచనలు సమర్పించింది. రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏపీ జెఏసీ అమరావతిలోని సభ్య సంఘాలతో కలిసి రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖ కార్యదర్శి వాడ్రేవు వినయ్ చంద్‌ను కలిసి ఈ ప్రతిపాదనలను వివరించారు.

సంఘం చేసిన ప్రధాన సూచనల్లో-క్రమశిక్షణా చర్యలు సేవలో ఉన్నా లేదా రిటైర్ అయినా రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని, రిటైర్మెంట్ అనంతరం క్రిమినల్ కేసులపై స్పష్టత ఇవ్వాలని పేర్కొన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కేసుల్లో కనీస సేవా కాలం మినహాయించి పూర్తి పెన్షన్ ప్రయోజనాలు కల్పించాలని, వైద్య ధ్రువీకరణతో తీసుకున్న సెలవులను క్వాలిఫైయింగ్ సర్వీస్‌లో పరిగణించాలని సూచించారు. అలాగే, మెడికల్ ఇన్వాలిడేషన్ పొందిన సీపీఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్, గ్రాచ్యుటీ వర్తింపజేయాలని, కమ్యూటేషన్ రీస్టోరేషన్ కాలాన్ని 15 నుంచి 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు.

ఫ్యామిలీ పెన్షన్ పరిరక్షణకు సంబంధించి రిటైర్మెంట్ తర్వాత మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు పెన్షన్ కాలాన్ని పెంచాలని, వితంతువుల డిక్లరేషన్ సంవత్సరానికి ఒకసారి మాత్రమే సమర్పించే విధానం ఉండాలని సూచించారు. ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిగణించి గుర్తింపు పొందిన సేవా సంఘాలతో ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సంఘం విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి కుటుంబ భద్రత కోసం ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఏపీ జెఏసీ అమరావతి కట్టుబడి ఉంటాయని బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ శాఖపై దాడి హేయం

- మౌనంగా ఉండబోం...
- ఖచ్చితంగా తగిన రీతిలో జవాబు ఇస్తాం
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖపై కమ్యూనిస్టు భావజాలానికి చెందిన కొందరు వ్యక్తులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. ప్రజాస్వామ్యంలో హింసకు ఎలాంటి స్థానం లేదని, ఇలాంటి చర్యలు పిరికిపంద ధోరణిని ప్రతిబింబిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

కమ్యూనిస్టు పార్టీకి రాష్ట్రంలో ప్రజాధారితం లేదని, వారు కేవలం గోడలపై రాతలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. గతంలో సిద్ధాంతపరమైన ప్రత్యర్థులుగా భావించామని, కానీ ప్రస్తుతం వారి పరిస్థితి చూసి సానుభూతి కూడా కలుగుతోందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల మధ్య పోటీతో ఎదగాలని, హింస మార్గాన్ని విడిచిపెట్టి ప్రజాక్షేత్రంలో విశ్వాసం పొందాలని సూచించారు.

ప్రస్తుతం జరుగుతున్న ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో తమ ఉనికిని చాటుకోవడానికే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి రెచ్చగొట్టే చర్యలు కొనసాగితే తగిన విధంగా స్పందిస్తామని , ఇదే ధోరణి కొనసాగితే భవిష్యత్తులో ఒకటికి పది రెట్లు ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ దాడిపై తాము మౌనంగా ఉండబోమని, దీనికి ఖచ్చితంగా తగిన రీతిలో జవాబు ఇస్తామని నాగోతు రమేష్ నాయుడు స్పష్టం చేశారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467